ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 17 జూలై 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 112 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఆపరేషన్ కగార్‌తో భారీ నష్టమే





తెలుగు రాష్ట్రాల్లోని కృష్ణా, గోదావరి నదులకు సంబంధించి జలవివాదాల పరిష్కారానికి ముందడుగు పడింది. రెండు రాష్ట్రాల్లోని ప్రాజెక్టుల సమస్యల సమగ్ర పరిష్కారానికిగాను కమిటీని నియమించాలని నిర్ణయించారు.

# జలవివాదాలపై కమిటీ

న్యూఢిల్లీ/హైదరాబాద్,

తెలుగు రాష్ట్రాల్లోని కృష్ణా, గోదావరి నదులకు సంబంధించి జలవివాదాల పరిష్కారానికి ముందడుగు పడింది. రెండు రాష్ట్రాల్లోని ప్రాజెక్టుల సమస్యల సమగ్ర పరిష్కారానికిగాను కమిటీని నియమించాలని నిర్ణయించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అధికారులు, సాంకేతిక నిపుణులతో ఈ కమిటీని ఈ నెల 21లోగా నియమించనున్నారు. ఈ మేరకు బుధవారం న్యూఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఆధ్వర్యంలో జరిగిన రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు, కృష్ణా, గోదావరి జలాలకు సంబంధించి 13 అంశాలు ఎజెండాగా నిర్వహించిన ఈ సమావేశానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబునాయుడు.. నీటి పారుదల శాఖ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నిమ్మల రామానాయుడు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సీనియర్ అధికారులు హాజరయ్యారు. దాదాపు గంటన్నరపాటు జరిగిన ఈ సమావేశంలో రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాలు, నీటి నిర్వహణ పద్ధతులకు సంబంధించి కీలక అంశాలపై చర్చించారు. వివాదాల పరిష్కారం

- రెండు రాష్ట్రాల నిపుణులు, అధికారులతో ఏర్పాటు.. 21లోగా నియామకం
- రిజర్వాయర్ల ఔట్‌ఫ్లోల వద్ద టెలిమెట్రీలకు సుముఖం
- కృష్ణా నదీ యాజమాన్య బోర్డు ఏపీకి తరలింపు
- గోదావరి బోర్డు హైదరాబాద్‌లో కొనసాగింపు
- శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులకు ఏపీ అంగీకారం
- రెండు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీలో నిర్ణయాలు

## వచ్చే నెలలో చైనాకు ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, :

ప్రధాని నరేంద్ర మోదీ త్వరలో చైనాలో పర్యటించనున్నారు. ఆగస్టు 31 నుంచి సెప్టెంబరు 1 వరకు జరగబోయే షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సుకు ఆయన హాజరుకానున్నట్లు సమాచారం. ఈ సదస్సులో చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్‌తో ప్రధాని మోదీ చర్చలు జరిపే అవకాశం ఉంది. వీరిద్దరూ గతేడాది అక్టోబరులో రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో చివరిసారిగా కలుసుకున్నారు. ఇరుదేశాల మధ్య ప్రస్తుతం ఉద్రిక్తంగా ఉన్న సంబంధాలు మోదీ పర్యటనతో మెరుగుపడతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. కాగా, 2020లో తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో సైనిక ఘర్షణల తర్వాత మోదీ చైనాను సందర్శించడం ఇదే మొదటిసారి కానుంది.



## ఫర్టిలైజర్స్ ఫ్యాక్టరీలో అమ్మోనియా లీకేజీ

### ఉత్పత్తికి అంతరాయం !

ఆదిలాబాద్ : రామగుండం ఫర్టిలైజర్స్ ఫ్యాక్టరీలో లో అమ్మోనియా లీకేజీ కలకలం రేపింది. ఈరోజు (బుధవారం) రాత్రి కర్మాగారంలో ఒక్కసారిగా అమ్మోనియా లీకవ్వడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఎటువంటి ప్రమాదం జరగకుండా ఉత్పత్తిని తాత్కాలికంగా నిలిపివేశారు.అధికారుల సమాచారం ప్రకారం లీకేజీ మరమ్మతులకు కనీసం 15 రోజులు సమయం పట్టే అవకాశం ఉందని తెలిపారు. ఈ కారణంగా కర్మాగారం పూర్తిగా 15 రోజులపాటు మూసివేయనున్నట్లు వెల్లడించారు. మరమ్మతులు పూర్తయిన తర్వాత వీలైనంత త్వరగా ఉత్పత్తిని తిరిగి ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.

## స్థానిక ఎన్నికల ప్రక్రియ ముమ్మరం..

2

-ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం
- జడ్పీటీసీ, ఎంపీటీసీల స్థానాల ఖరారు
- ఎన్నికల సామగ్రి జిల్లాలకు పకడ్బందీగా సరఫరా చేయాలి
- జడ్పీ ఈసీవోలు, డీపీవోలకు పీఆర్‌ఆర్డీ డైరెక్టర్ సృజన ఆదేశాలు






2

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ఇది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం..
- ఇందిరమ్మ పాలన లో - పేదల ఆశలకు నిజమైన భరోసా..
- మహిళా స్వయం శక్తి సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ...
- ఇందిరా మహిళా శక్తి సంబరాల సభలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.



## మూడు రోజులు భారీ వర్షాలు

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం

వివరాలు 2 లో..



దమ్ముంటే రేవంత్ రెడ్డి కూలిందంటున్న

## మేడిగడ్డ బరాజ్ మీదనే చర్చ పెడదాం

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భారత రాష్ట్రసమితి కేటీఆర్ సవాల్

వివరాలు 2 లో..

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం...

భద్రాద్రి కొత్తగూడెం సిద్ధం న్యూస్

ద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలో దమ్మపేట మండలం ్మపేట గ్రామంలో గిరిజన జూనియర్ కళాశాల మైదానం లో ఇందిరా మహిళా శక్తి ంరాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం నుండి ్రావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి, అశ్వరావుపేట, ్మపేట, చంద్రుగొండ మరియు ములకలపల్లి మండలాల మహిళా స్వయం శక్తి సంఘాలకు ల పోటీలు, ముగ్గుల పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం కళాశాల ానంలో ఏర్పాటుచేసిన సభకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర ంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన యు మహిళా శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల శాఖ అధికారిణి స్వర్ణలత లేనినా ్రావుపేట నియోజకవర్గం పరిధిలో మహిళా స్వయం శక్తి సంఘాలు మరియు అంగన్వాడి ాల ద్వారా మహిళల అభ్యున్నతకి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు మహిళలకు ేస్తున్న ప్రోత్సాహకాల గురించి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం ప్రభుత్వం చారిత్రక ూలు తీసుకుంటోంది అన్నారు. వడ్డీ లేని రుణాలు తో పాటు, మహిళల కోసం ్యకంగా తీసుకువచ్చిన బీమా భద్రత పథకాలు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ్ కార్డులు, సబ్సిడీ బియ్యం వంటి పథకాలు నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శనం, అని ారు .గత ప్రభుత్వం పాలనలో ఎనిమిది లక్షల కోట్ల అప్పు తెచ్చి కాళేశ్వరం, మిషన్ తీయ, మిషన్ భగీరథ వంటి ప్రాజెక్టులు ఎంతో అద్భుతం అని చెప్పిన అవి ఏ పేదవాడికి యోగపడలేదని, పేదల జీవితాల్లో అసలు మార్పే రాలేదన్నారు. ఏ రాష్ట్ర ప్రభుత్వము ని విధంగా ప్రజల దీవెనలతో ఈ రోజు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ిడ్డలకు భరోసా ఇచ్చే ప్రభుత్వంగా రూపాంతరం చెందింది, అని అన్నారు.

త ప్రభుత్వం 3075 కోట్లు పావలా వడ్డీకి సంబంధించిన బకాయిలు చెల్లించలేదని, ్త్వం ఏర్పడిన తర్వాతరాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకూ 865 కోట్లు పావల వడ్డీ కింద ాళా సంఘాల ఖాతాల్లో జమ చేశామన్నారు. అదేవిధంగా, మహిళా సభ్యుల బీమా ాన్ని పునరుద్ధరించి, సహజ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాద మరణానికి రూ.10 లక్షల ా భద్రత కల్పించినట్లు చెప్పారు.గత పాలనలో 18%-%60 ఏళ్ల వయస్సులో మాత్రమే ాళా స్వయం శక్తి సంఘాల్లో సభ్యత్వం ఉండేదని, ఇప్పుడైతే 15%-%65 ఏళ్ల మహిళలు ్యలయ్యే అవకాశం కల్పించినట్లు మంత్రి తెలియజేశారు. ఇది లక్షలాది మంది మహిళలకు చేకూరుస్తుందని చెప్పారు.పేదలకు ఇళ్ల నిర్మాణం ప్రధాన ప్రాధాన్యతగా తీసుకున్న ్త్వం మొదటి విడతలో అశ్వరావుపేట నియోజకవర్గానికి 4,500 ఇళ్లను మంజూరు ందన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం ంగా ముందుకు సాగుతామని వెల్లడించారు.అలాగే, మహిళల అభివృద్ధికి దోహదపడేలా ్య సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా సంఘాల పేరుపై బస్సుల కొనుగోలు వంటి ఆవిష్కరణాత్మక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం పేదవాడి పొట్ట నింపుకునే తెల్ల కార్డు ఇవ్వడం మర్చిపోతే ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వం రేషన్ కార్డ్ మాత్రమే కాకుండా దొడ్డు బియ్యం స్థానంలో ఆడబిడ్డలకి సన్నబియ్యం ఇస్తామని చెప్పి ఇస్తున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో తాటాకు ఇల్లు ఉండే ప్రతి గూడాన్ని ప్రత్యక్షంగా చూసి పేదవాడి బాధలు ఆవేదనను తీర్చే విధంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. చాలా సంవత్సరాలుగా గిరిజన ప్రాంతంలో గిరిజనులు గిరిజన ఇతరులు సాగు చేస్తున్న పోడు భూమి దారులను ఇబ్బందులకు చేయవద్దని అధికారులు అత్యుత్సాహంతో వారిని ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షించేది లేదని మంత్రి తెలిపారు. పేదవాడికి సాయం చేసే, వాడికి అండగా ఉండి పేదవాడి కన్నీరు తుడిచే ప్రభుత్వం పేదోడికి భరోసా ఇచ్చే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని మంత్రి అన్నారు.

## మహిళల అభివృద్ధికే ప్రభుత్వం కట్టుబడి ఉంది –

### అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ..

మహిళా శక్తి మహిళల సాధికారతను లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది అన్నారు. గడపగడపకు నూతన ఇళ్లు నిర్మించి 'ఇందిరమ్మ రాజ్యం'ను తిరిగి తీసుకొస్తున్నాం, అని వివరించారు. "భూముల విషయంలో సంవత్సరాలుగా ఎదురవుతున్న సమస్యలకు భూభారతి ద్వారా ప్రక్షాళన స్థిరమైన పరిష్కారాలను తీసుకొస్తున్నాం తెలిపారు . దీనివల్ల రైతులకు, పేదలకు ఎంతో ఊరట కలిగింది అన్నారు. ఈ మారుమూల గిరిజన ప్రాంతమైన అశ్వరావుపేట నియోజకవర్గానికి ఇతర ప్రాంతాల కంటే ఎక్కువగా ఇళ్లు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహిళా సంఘాల అభివృద్ధి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా శక్తి పథకాల అమలు జరుగుతోందని తెలిపారు.ఇది కేవలం శుభారంభం మాత్రమే. రాబోయే రోజుల్లో మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి మరిన్ని అవకాశాలు కల్పించబోతున్నాం అన్నారు. అనంతరం అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలోని 219 మహిళా స్వయం శక్తి సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం 21.5 కోట్లు, 3255 స్వయం శక్తి సంఘాలకు వడ్డీ లేని రుణాల క్రింద 3.23 కోట్లు మరియు రుణబీమా కింద 9 స్వయం శక్తి సంఘాలకు ఆరు లక్షల 88 వేల రూపాయల చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందించారు. అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలోని నూతనంగా మంజూరైన కొత్త రేషన్ కార్డులు 1393 మంత్రి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, డీఎస్ఓ రుక్మిణి, దమ్మపేట తాసిల్దార్ భగవాన్ రెడ్డి మరియు మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జలవివాదాలపై కమిటీ

మొదటిపేజీ తరువాయి

కోసం కమిటీ ఏర్పాటుపై నిర్ణయంతోపాటు కృష్ణా బేసిన్‌లోని ప్రాజెక్టుల నుంచి కాలువలకు వెళ్లే నీటి ప్రవాహాల తీరుతెన్నులను రియల్ టైంలో పర్యవేక్షించడానికి టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీంతోపాటు శ్రీశైలం డ్యామ్‌ను పరిరక్షించడానికి జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్‌డీఎసఏ) నివేదిక మేరకు మరమ్మతు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఇక కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)ను హైదరాబాద్ నుంచి ఏపీకి తరలించాలన్న నిర్ణయం కూడా జరిగింది. గోదావరి బోర్డును హైదరాబాద్‌లో కొనసాగిస్తూ.. కృష్ణా బోర్డు కార్యాలయాన్ని విజయవాడ లేదా అమరావతికి తరలించేందుకు ఇద్దరు సీఎం రేవంత్‌రెడ్డి, చంద్రబాబు అంగీకారం తెలిపారు.

### ఇది తెలంగాణ విజయం..

తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలకు ఇరు రాష్ట్రాలు, జలశక్తి అధికారులు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులతో కమిటీ ఏర్పాటుకు నిర్ణయం జరిగిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కృష్ణా జలాల వినియోగంపై టెలిమెట్రీ యంత్రాల ఏర్పాటుకు, శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులకు ఏపీ అంగీకరించిందని చెప్పారు. ఇది తెలంగాణ సాధించిన విజయమన్నారు. శ్రమశక్తి భవన్‌లో ముఖ్యమంత్రుల సమావేశం అనంతరం ఢిల్లీలోని లీ మెరిడియన్ హోటల్‌లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమారెడ్డితో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. సమావేశంలో బనకచర్లకు సంబంధించిన అంశాలేవీ ప్రస్తావనకు రాలేదన్నారు. గోదావరి-బనకచర్ల కడతామని ఏపీ అడిగితేనే కదా.. తాము అభ్యంతరం తెలిపేదని వ్యాఖ్యానించారు. అసలు ఎజెండాలో బనకచర్ల ప్రతిపాదనే లేదని, అలాంటప్పుడు ఆ ప్రాజెక్టును ఆపాలనే చర్చ ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. బనకచర్లపై తాము ఇప్పటికే ఫిర్యాదు చేశామని, తమ ఫిర్యాదును పరిగణలోనకి తీసుకుని పోలవరం అథారిటీ, సీడబ్ల్యూసీ, గోదావరి బోర్డు ఏపీ తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశాయని గుర్తు చేశారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సంస్థలు కూడా ఆ ప్రాజెక్టుపై అభ్యంతరాలు లేవనెత్తాయని తెలిపారు. కృష్ణా, గోదావరి నదులపై ఉమ్మడి రాష్ట్రాల సమస్యలను చర్చించడానికి, గుర్తించడానికి ఇంజినీర్లు, నిపుణులతో కమిటీని ఏర్పాటు చేయాలని, ఆ కమిటీలో చర్చించిన తర్వాత మిగతా అంశాలు ముఖ్యమంత్రుల స్థాయిలో చర్చించాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. నీటి కేటాయింపులు, ప్రాజెక్టుల నిర్మాణం, పాత ప్రాజెక్టులకు అనుమతులు, నిర్మిస్తున్న ప్రాజెక్టులపై అభ్యంతరాలు.. వంటివన్నీ కమిటీ 30 రోజుల్లో గుర్తిస్తుందని అన్నారు. ఇది అపెక్స్ కమిటీ సమావేశం కాదని, కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమావేశమని పేర్కొన్నారు.

### కృష్ణా జలాల వినియోగంపై టెలిమెట్రీ యంత్రాలు..

కృష్ణా జలాల నీటి వినియోగంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎన్నెన్ని నీళ్లను వినియోగిస్తున్నాయనే దానిపై టెలిమెట్రీ యంత్రాలు ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించినట్టు సీఎం రేవంత్ తెలిపారు. దీనివల్ల నీటి వినియోగానికి సంబంధించిన సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు డ్యామేజ్ అయ్యిందని, దీనికి తక్షణమే మరమ్మతు చేయాలని ఎన్‌డీఎసఏ సహా మిగిలిన సంస్థలు నివేదికలు ఇచ్చాయని అన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ బాధ్యత ఏపీ ప్రభుత్వానిదే అయినందున మరమ్మతుకు ఏపీ అంగీకారం తెలిపిందని చెప్పారు. గోదావరి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డులు చెరో రాష్ట్రంలో ఉండాలని పునర్విభజన చట్టంలో, 2020 అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో నిర్ణయం జరిగిందని గుర్తు చేశారు. గత పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్.. తెలంగాణకు తీరని అన్యాయం చేశారని, తెలంగాణ హక్కులను కేసీఆర్ ఆంధ్రాకు ధారాదత్తం చేశారని సీఎం రేవంత్ ఆరోపించారు. పదేళ్లలో ఏ జలవివాదానికీ పరిష్కార మార్గాన్ని చూపలేదన్నారు. 2020లో ఇద్దరు ముఖ్యమంత్రులు సంతకాలు పెట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఎవరూ ఆ ప్రతిపాదనలు ఏమయ్యాయని ప్రశ్నించలేదని, కానీ.. ఇప్పుడు తాము పరిష్కరిస్తుంటే దాన్నొక సమస్యలా చూస్తున్నారని మండిపడ్డారు. జల వివాదాలపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని, ఈ సమయంలో లడాయి చేసే అంశం ఎక్కడి నుంచి వస్తుందని ప్రశ్నించారు. ఈ చర్చలతో పరిష్కారం లభించకపోతే అప్పుడు పోరాటం గురించి ఆలోచిస్తామన్నారు. ఈ భేటీ ఇరు రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కారం కోసమేతప్ప.. సమస్యలను పెద్దవి చేసుకోవడానికి కాదన్నారు.

## తెలుగు రాష్ట్రాల మధ్య గొడవల కోసం కొందరి ఎదురుచూపు..

తెలుగు రాష్ట్రాల మధ్య జరిగిన చర్చలు సహృద్భావ వాతావరణంలో జరిగాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అయితే, రెండు రాష్ట్రాల మధ్య గొడవల కోసం కొందరు ఎదురు చూస్తున్నారని ఆరోపించారు. ఇరు రాష్ట్రాలు కొట్టుకుంటే తమకు బాగుంటుందని వాళ్లు (బీఆర్ఎసను ఉద్దేశించి) అనుకుంటున్నారని, వారిని చూసి జాలిపడడం తప్ప ఏమీ చేయలేమని అన్నారు. పదేళ్లు అవకాశమిచ్చినా ఏ సమస్యనూ పరిష్కరించలేకపోయారని, వాళ్ల దుఃఖాన్ని, బాధను తాము అర్థం చేసుకుంటామని ఎద్దేవా చేశారు. వాళ్లకు సమాధానం ఇవ్వడానికి తాము లేమని, తెలంగాణ ప్రజలకు జవాబుదారీగా ఉన్నామని చెప్పారు. పరిపాలన ఎలా చేయాలో తమకు తెలుసునన్నారు. వివాదాలు చెలరేగకుండా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడం తమ బాధ్యత అని అన్నారు. అపెక్స్ కమిటీ సమావేశం కూడా భేటీకి ఎటువంటి నిబద్ధత ఉంటుందని అడిగిన ప్రశ్నకు రేవంత్ బదులిస్తూ.. పార్లమెంట్ సాక్షిగా జరిగిన చట్టాలకే దిక్కులేదని, ప్రధాని నరేంద్రమోదీ వాటిని ఏ రోజూ పట్టించుకోలేదని వ్యాఖ్యానించారు. నమ్మకం మీదే ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీలు మల్లు రవి, అభిషేక్ సింఘ్వీ, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, రఘువీర్‌రెడ్డి, రఘురాంరెడ్డి, కడియం కావ్య, సురేష్ షెట్కార్, వంశీకృష్ణ, బలరాం నాయక్ పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల ప్రక్రియ ముమ్మరం..

హైదరాబాద్,

ాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ మరింత ఊపందుకున్నది. ఎన్నికలు నిర్వహించడం కోసం జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను ష్ట ప్రభుత్వం నిర్ధారించింది. ఈ మేరకు బుధవారం అధికారిక ఉత్తర్వులు జారీచేసింది. రాష్ట్రంలో మొత్తం ఎంపీటీసీ స్థానాలు 5,773, డ్పీటీసీ స్థానాలు 566 ఉన్నట్టు ప్రకటించింది. పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పో లింగ్ సిబ్బంది వివరాలను సిద్ధం చేయాలని కలెక్టర్లను ఎన్నికల సంఘం ఇప్పటికే ఆదేశించింది. ఎంపీటీసీ ఎన్నికల తర్వాత సర్పంచ్ ఎన్నికల నిర్వహణ ఉండటంతో అధికారులతోపాటు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తున్నది. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రిని ద్ధం చేయాలని జడ్పీ ఈసీవోలు, జిల్లాల పంచాయతీ అధికారులకు పీఆర్‌ఆర్డీ శాఖ డైరెక్టర్ సృజన గురువారం ఆదేశాలు జారీచేశారు.

పోలింగ్ సామగ్రి చెక్ చేయండి: సృజన, పీఆర్‌ఆర్డీ శాఖ డైరెక్టర్

ాష్ట్రంలో గ్రామ పంచాయతీలు, మం డల పరిషత్తులు, జిల్లా పరిషత్తులకు సంబంధించిన ఎన్నికలు- 2025 నిర్వహణకు అవసరమైన ఎన్నికల సామగ్రిని అన్ని జిల్లాలకు సరఫరా చేయాలని పీఆర్‌ఆర్డీ శాఖ డైరెక్టర్ సృజన సూచించారు. తమ జిల్లాలకు సరఫరా అయిన సామగ్రిని సమీక్షించి, సరిగా పనిచేస్తున్నవో లేదో కూడా తనిఖీ చేసి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.

ులాబీ, తెలుపు పోలింగ్ పేపర్లు, పేపర్ సీళ్లు, అడ్రస్ ట్యాగ్ లు, హ్యాండ్‌బుక్స్, స్టాట్యూటరీ, నాన్-స్టాట్యూటరీ ఫారంలు, కవర్లు వంటి సామగ్రి నిరుడే సరఫరా అయినందున, వాటి స్థితిని పరిశీలించాలని సూచించారు. హైకోర్టు ఇ చ్చిన ఉత్తర్వుల ప్రకారం ఎన్నికల ప్రక్రియను సెప్టెంబర్ 30లోపు పూర్తి చేయాలని స్పష్టంచేశారు. లోపాలు జరిగితే జెడ్పీ సీఈవోలు, డీపీవోలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మూడు రోజులు భారీ వర్షాలు

హైదరాబాద్,

్రష్టంలో నైరుతి రుతుపవనాలు చురుకుగా మారాయి. ఈ ప్రభావంతో మూడు ులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశమున్నదని హైదరాబాద్ వాతావరణ ద్రం అంచనా వేసింది. రుతుపవన ద్రోణి బుధవారం రాజస్థాన్ పరిసర ంతాలలోని అల్పపీడనం మీదుగా ఈశాన్య బంగాళాఖాతం వరకు ాసాగుతున్నట్టు వెల్లడించింది. ఈనెల 22వ తేదీ వరకు తేలికపాటి నుంచి స్తరు వర్షాలు కురిసే అవకాశమున్నట్టు ప్రకటించింది.బుధవారం ఉమ్మడి లాబాద్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, దరాబాద్ జిల్లాల్లో పలుచోట్ల ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసినట్టు డించింది. గురువారం ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. గడిచిన 24 గం టల్లో మెదక్, ూరెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట్ జిల్లాల్లో తేలికపాటి వర్షాలు ిసినట్టు వెల్లడించింది. అత్యధికంగా మెదక్ జిల్లా చేగుంటలో 2.85 సెం.మీ ం కురిసినట్టు పేర్కొన్నది.

### దమ్ముంటే రేవంత్ రెడ్డి కూలిందంటున్న

# మేడిగడ్డ బరాజ్ మీదనే చర్చ పెడదాం

రేవంత్ పైన సంచలన వ్యాఖ్యలు చేసిన కెటిఅర్. ఈ రోజు తెలంగాణ భవన్ లో జరిగిన దళిత బంధు సాదన సమితి సమావేశంలో మాట్లాడిన కెటిఅర్

దమ్ముంటే రేవంత్ రెడ్డి కూలిందంటున్న మేడిగడ్డ బరాజ్ మీదనే చర్చ పెడదాం

దమ్ముంటే రేవంత్ మేము విసిరిన సవాల్ స్వీకరించాలి

చర్చకు రా అని సవాలు విసిరి చర్చకు వెళితే రేవంత్ రెడ్డి పారిపోయిండు

చర్చకు వస్తవా అని పిలిచి పారిపోయిన పిరికిసన్నాసి రేవంత్ రెడ్డి

మరొకసారి చర్చకు వస్తావా అని అడుగుతున్నాడు

మరొకసారి నాగార్జునసాగర్ కట్టపైన చర్చకు వస్తావా అని సవాల్ విసిరిండు

రేవంత్ రెడ్డికి తెలివిలేక కాలేశ్వరాన్ని కూలేశ్వరం అంటున్నాడు

నాగార్జునసాగర్ కట్టమీద కాదు కానీ మేడిగడ్డ బ్యారేజ్ మీద చర్చకు రావాలని సవాలు విసురుతున్నాం

ఇప్పటికే మా సీనియర్ నాయకులు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మేడిగడ్డ బరాజ్ వద్దకు వెళ్లి వచ్చి మరి ఈ మేరకు సవాల్ విసిరిండు

దమ్ముంటే రేవంత్ రెడ్డి మేడిగడ్డ బరాజ్ మీద చర్చకు మేము విసిరిన సవాల్ స్వీకరించాలి

తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గం చివరి మడి వరకు నిలిచిన నాయకుడు కేసీఆర్ అని రేవంత్ కు తెలుసు

అయినా కూడా రేవంత్ రెడ్డి అబద్దాలు మాట్లాతున్నాడు

రేవంత్ పైన సంచలన వ్యాఖ్యలు చేసిన కెటిఅర్

ముఖ్యమంత్రి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారు

కేటీఆర్ ముఖ్యమంత్రి తనను దొంగ లెక్క చూస్తున్నారని పదేపదే మాట్లాడుతున్నారు

ఇచ్చిన అమలు చేయమంటే ఏం చేస్తారో చేసుకోండి%ౌ% నన్ను కోసుకు తింటారా అంటూ రంకెలు వేస్తున్నారు

ఏం పీక్కుంటారో పీక్కోండి అని ప్రజలను అంటున్నాడు

రానున్న స్థానిక సంస్థల్లో ప్రజలు ఏం పీక్కుంటారో చూపిస్తారు

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసినప్పుడు రేవంత్ రెడ్డి లాంటి దొంగలు, లంగలు పదవుల్లోకి వస్తారని ఊహించలేదు

అందుకే ఐదు సంవత్సరాల పాటు పదవిలో ఉండే విధంగా రాజ్యాంగం రాశారు

లేకుంటే దేశంలో రేవంత్ లాంటి మోసాగాళ్లను రీకాల్ చేసే వ్యవస్థను దేశంలో కూడా ప్రవేశపెట్టేవారు.

రాజకీయాల్లో తిట్లు వాడడం మాకు ఇష్టం లేదు

కానీ రేవంత్ రెడ్డికి ఆయన భాషలో చెప్తేనే అర్థమవుతుందని మాట్లాడాల్సి వస్తుంది

కుక్క కాటుకు చెప్పు దెబ్బ అన్నట్లు మేము కూడా తిట్లు వాడక తప్పడం లేదు

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

**ఇది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం..**
**ఇందిరమ్మ పాలన లో పేదల ఆశలకు నిజమైన భరోసా..**
**మహిళా స్వయం శక్తి సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ...**
**ఇందిరా మహిళా శక్తి సంబరాల సభలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**








భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /16 జూలై/ అక్షరం న్యూస్: అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలో దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో గిరిజన జూనియర్ కళాశాల మైదానం లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం నుండి అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి, అశ్వరావుపేట, దమ్మపేట, చంద్రుగొండ మరియు ములకలపల్లి మండలాల మహిళా స్వయం శక్తి సంఘాలకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన సభకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన మరియు మహిళా శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల శాఖ అధికారిణి స్వర్ణలత లేనినా అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలో మహిళా స్వయం శక్తి సంఘాలు మరియు అంగన్వాడి కేంద్రాల ద్వారా మహిళల అభ్యున్నతకి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు మహిళలకు అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుంటోంది అన్నారు. వడ్డీ లేని రుణాలు తో పాటు, మహిళల కోసం ప్రత్యేకంగా తీసుకువచ్చిన బీమా భద్రత పథకాలు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సబ్సిడీ బియ్యం వంటి పథకాలు నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శనం, అని తెలిపారు .గత ప్రభుత్వం పాలనలో ఎనిమిది లక్షల కోట్ల అప్పు తెచ్చి కాలేశ్వరం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి ప్రాజెక్టులు ఎంతో అద్భుతం అని చెప్పిన అవి ఏ పేదవాడికి ఉపయోగపడలేదని, పేదల జీవితాల్లో అసలు మార్పే రాలేదన్నారు. ఏ రాష్ట్ర ప్రభుత్వము చేయని విధంగా ప్రజల దీవెనలతో ఈ రోజు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆడబిడ్డలకు భరోసా ఇచ్చే ప్రభుత్వంగా రూపాంతరం చెందింది, అని అన్నారు.గత ప్రభుత్వం 3075 కోట్లు పావలా వడ్డీకి సంబంధించిన బకాయిలు చెల్లించలేదని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకూ 865 కోట్లు పావల వడ్డీ కింద మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేశామన్నారు. అదేవిధంగా, మహిళా సభ్యుల బీమా పథకాన్ని పునరుద్ధరించి, సహజ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాద మరణానికి రూ.10 లక్షల బీమా భద్రత కల్పించినట్లు చెప్పారు. గత పాలనలో 18%-%60 ఏళ్ల వయస్సులో మాత్రమే మహిళా స్వయం శక్తి సంఘాల్లో సభ్యత్వం ఉండేదని, ఇప్పుడైతే 15%-%65 ఏళ్ల మహిళలు సభ్యులయ్యే అవకాశం కల్పించినట్లు మంత్రి తెలియజేశారు. ఇది లక్షలాది మంది మహిళలకు లబ్ధి చేకూరుస్తుందని చెప్పారు. పేదలకు ఇళ్ల నిర్మాణం ప్రధాన ప్రాధాన్యతగా తీసుకున్న ప్రభుత్వం మొదటి విడతలో అశ్వరావుపేట నియోజకవర్గానికి 4,500 ఇళ్లను మంజూరు చేసిందన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతామని వెల్లడించారు. అలాగే, మహిళల అభివృద్ధికి దోహదపడేలా వెయ్యి సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా సంఘాల పేరుపై బస్సుల కొనుగోలు వంటి ఆవిష్కరణాత్మక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి తెలిపారు.

## చిలుకూరు ప్రమీల రాణి కిఘున నివాళులు అర్పించిన...మంత్రి పొంగులేటి, టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్







**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 16 (అక్షరంన్యూస్)**
పెనుబల్లి: లంకపల్లి గ్రామంలో టిజీ ఐడిసీ ఛైర్మెన్ మువ్వా విజయబాబు మేనమామ చిలుకూరు రామారావు (లేటు) భార్య ప్రమీల రాణి మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , టిజీ ఐడిసీ ఛైర్మెన్ మువ్వా విజయబాబు , ఎమ్మెల్యే మట్టా రాగమయి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య , కాంగ్రెస్ సీనియర్ నాయకులు మట్టా దయానంద్ ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, జిల్లా స్థాయి, మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేయాలి.

**కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 16 జూలై / లీగల్/ అక్షరం న్యూస్ :
న్యాయవాదుల సంక్షేమానికి కొత్త కోర్టులు,హెల్త్ కార్డులు, గృహ స్థలాల కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంగా నూతన న్యాయస్థానాల ఏర్పాటుకు కృషి చేయాలని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ కోరారు.బుధవారం న్యాయవాదుల సంఘం లైబ్రరీ హాల్ నందు కాంగ్రెస్ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు వెల్లంకి వెంకటేశ్వరరావు అధ్యక్షతన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మోతుకురీ ధర్మారావు,నాగ సీతారాములు,రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్ర కమిటీ సభ్యులు జే.బీ.శౌరి, జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,ఉమ్మడి జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావుల ద్వారా ప్రభుత్వం దృష్టికి ఈ విషయాలను తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఎస్సీ-ఎస్టీ కోర్టు,ఫ్యామిలీ కోర్టు,లేబర్ కోర్టు వంటి నూతన న్యాయస్థానాల ఏర్పాటుకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ల, గవర్నమెంట్ ప్లీడర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,కొత్తగా నోటరీ నోటిఫికేషన్ విడుదల చేయాలని,2019 తర్వాత ఎన్రోల్ అయిన ప్రతీ న్యాయవాదికి హెల్త్ కార్డులు మంజూరు చేయాలని,ప్రస్తుతం ఉన్న హెల్త్ కార్డ్ ల పరిమితిని రెండు లక్షల నుంచి ఐదు లక్షల రూపాయలకు పెంచాలని కోరారు.అలాగే అర్హులైన న్యాయవాదులకు గృహ స్థలాలు మంజూరు చేయాలని,న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు ప్రభుత్వం సంకల్పబద్ధంగా ముందుకు వస్తుందని,నూతన న్యాయస్థానాల ఏర్పాటుతో పాటు వాటికి సంబంధించిన న్యాయసౌధాల నిర్మాణం,న్యాయమూర్తుల నివాస గృహాల నిర్మాణం కోసం ప్రయత్నాలు ప్రారంభిస్తామని సన్మాన గ్రహీతలు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భాగం మాధవ్ రావు,రేపాక వెంకటరత్నం,పలివెల సాంబశివరావు,వి.వి.సుధాకర్ రావు,వై.వి.రామారావు,రావి విజయ్ కుమార్,ఊట్ల రాజేశ్వరరావు,ఎర్రపాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి మైనారిటీ కళాశాలలో ఘనంగా స్వాగతోత్సవం







**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జూలై 16/అక్షరంన్యూస్:**
కామారెడ్డి పట్టణ కేంద్రంలో ని తెలంగాణ మైనారిటీగురుకులజూనియ ర్ కళాశాలలోబుధవారంద్వితీయసంవత్స రవిద్యార్థులు మొదటిసంవత్సరవిద్యార్థ లకు ఘనంగా స్వాగతంపలుకుతూ ఫ్రెషర్స్ డే ను జరుపుకున్నారు మొదటి సంవత్స రం విద్యార్థులకు రెండవసంవత్సరంవిద్యా ర్థులు ఘనంగా స్వాగతం పలికారుఈ సం దర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మొహమ్మద్ ఇంతియాజ్ అలీ మాట్లాడుతూవిద్యార్థ లు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాన్ని చేరుకొ ని తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని సూచించారుఅనంతరంకార్యక్రమానికిము ఖ్య అతిథులుగా హాజరైన జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిదయానంద్ ఆర్ఎల్ సి బ షీర్ విజిలెన్స్ అధికారులు షేక్ జియా అ హ్మద్ హామీదుద్దీన్ ఎసిబంటుతదితరులు మాట్లాడుతూ మైనారిటీ పాఠశాల/ కళాశా లలలో విద్యార్థులకు అందుతున్న సదుపా యాల గురించి ప్రభుత్వపరంగా మైనారిటీ గురుకుల పాఠశాలలు కళాశాలలో కల్పిస్తు న్న నాణ్యమైన విద్య ఆరోగ్యకరమైన భోజ న వసతులతో పాటుపిల్లలఉజ్వల భవిష్య త్తు కొరకు నిర్వహించేపోటీ పరీక్షలకు అను గుణంగా విద్యవ్యవస్థనుఅందిస్తున్నారని సూచించారు కామారెడ్డిమైనారిటీ కళాశాల లోగత ఏడు సంవత్సరాల నుంచి సాధిస్తు న్నఅద్భుతమైన ఫలితాలను ఈ సందర్భం గా వివరించారుప్రతి ఒక్కరు మైనారిటీ గు రుకులాలను సద్వినియోగం చేసుకొని త మ పిల్లలను మైనారిటీ గురుకులాలలో చే ర్పించే విధంగా కృషి చేయాలనికోరారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ కేంద్రానికి చెందినముస్లిం మతపెద్దలు షేక్ ఇలియాజ్ హాఫీస్ అబ్దుల్ వకీల్ అల్ మన్నాన్ తదిత రులు కళాశాలబోధన బోధనేతర సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు






# మహిళల అభివృద్ధికే ప్రభుత్వం కట్టుబడి ఉంది

**అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 16 జూలై /అక్షరం న్యూస్:**
మహిళా శక్తి మహిళల సాధికారతను లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది అన్నారు. గడపగడపకు నూతన ఇళ్లు నిర్మించి 'ఇందిరమ్మ రాజ్యం'ను తిరిగి తీసుకొస్తున్నాం, అని వివరించారు. భూముల విషయంలో సంవత్సరాలుగా ఎదురవుతున్న సమస్యలకు భూభారతి ద్వారా ప్రక్షాళన స్థిరమైన పరిష్కారాలను తీసుకొస్తున్నాం తెలిపారు . దీనివల్ల రైతులకు, పేదలకు ఎంతో ఊరట కలిగింది అన్నారు. ఈ మారుమూల గిరిజన ప్రాంతమైన అశ్వరావుపేట నియోజకవర్గానికి ఇతర ప్రాంతాల కంటే ఎక్కువగా ఇళ్లు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహిళా సంఘాల అభివృద్ధి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా శక్తి పథకాల అమలు జరుగుతోందని తెలిపారు.ఇది కేవలం శుభారంభం మాత్రమే. రాబోయే రోజుల్లో మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి మరిన్ని అవకాశాలు కల్పించబోతున్నాం అన్నారు. అనంతరం అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలోని 219 మహిళా స్వయం శక్తి సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం 21.5 కోట్లు, 3255 స్వయం శక్తి సంఘాలకు వడ్డీ లేని రుణాల క్రింద 3.23 కోట్లు మరియు రుణబీమా కింద 9 స్వయం శక్తి సంఘాలకు ఆరు లక్షల 88 వేల రూపాయల చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందించారు. అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలోని నూతనంగా మంజూరైన కొత్త రేషన్ కార్డులు 1393 మంత్రి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, డీఎస్ఓ రుక్మిణి, దమ్మపేట తాసిల్దార్ భగవాన్ రెడ్డి మరియు మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు బోనాల పండుగ ఆహ్వాన పత్రి క అందజేత

**కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/జులై 16/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి పట్టణంలో ఆదివారం జ రగనున్న శ్రీ శ్రీ ముత్యాల పోచమ్మ ఆలయ బోనాల పండుగకు హాజరు కావాలని కోరు తూ స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రా వు కు బుధవారంరాత్రి కాంగ్రెస్ పార్టీ నాయ కులు ఆహ్వాన పత్రికను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్లా రెడ్డి పట్టణంలో జరిగే బోనాల పండుగకు తప్పకుండా హాజరవుతానని తెలిపారు ఎ మ్మెల్యే ను కలిసిన వారిలో మాజీ మున్సి పల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాజీ ఏఎంసీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి మాజీ సొసైటీ చైర్మన్ సాయిలుతిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి యువ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ తదితరులు ఉ న్నారు



# చంద్రబాబుకు తలొగ్గుతున్న కేంద్రం !

దొడ్డిదారిన దోపిడీచేయాలి. ఏదో రకంగా డబ్బులు వెనకేసుకోవడం రాజకీయ నాయకులకు అలవాటుగా మారింది. ముఖ్యంగా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల పాలకులు అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నా.. కేంద్రం చోద్యం చూస్తోంది. ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబుకు ఇప్పుడు బిజెపి వంతపాడుతోంది. ఆయన తానా అంటే..కేంద్రం తందానా అంటోంది. కారణం..బాబు ఎంపిల మద్దతుతో ఎన్డిఎ ప్రభుత్వం కొనసాగడమే. చాపకింద నీరులా చంద్రబాబు కూడా తనకు అనుకూలంగా ఉన్న పనులను మెల్లగా కానిచ్చే స్తున్నారు. మోడీ, అమిత్ షాలు కూడా బాబు పురమాయిస్తున్న పనులకు తలూపుతున్నారు. విశాఖ ఉక్కుకు నిధులు కేటాయించారు. పోలవరంకు నిధులు ఇచ్చారు. అమరావతికి నిధులు మంజూరు చేశారు. విశాఖలో యోగా డేను పెట్టి ప్రధానిని రప్పించారు. కేంద్రమంత్రులు ఎపికి వచ్చి వాలుతున్నారు. బాబుతో సంప్రదిం పులు చేస్తున్నారు. అశోకగజపతిని గవర్నర్‌ను చేశారు. ఇందులో కొన్ని రాష్ట్ర ప్రయోజనాలకు ఉద్దేశించి నవే. అమరావతిలో ఇప్పటికే 35వేల ఎకరాలు సేకరించినా, అది సరిపోదంటూ..మరింత భూమికి బాబు ఎసరు పెట్టారు. మరో 40వేల ఎకరాల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు. విభజన తరవాత తొలి ఐదేళ్ల కాలంలో అమరావతిని పూర్తి చేయలేదు. పోలవరంను పట్టాలకెక్కించలేదు. పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయలేదు. ఇప్పటికీ వారు కూడు,గూడు కోసం అల్లాడుతున్నా పట్టించుకోవడం లేదు. పోలవరం ఇప్పటికీ పూర్తి కాలేదు. ఎపిలో కలుపుకున్న ఐదు మండలాల సంగతి మాట్లాడడం లేదు. భద్రాచలం ఇవోపై దాడి చేసినా కిమ్మనడం లేదు. పోలవరం ఇంకా పూర్తికాకముందే పోలవరం–బనకచర్ల లింకు ప్రాజెక్టుపై చంద్రబాబు హడావిడి చేస్తుండడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. నీటి సమస్యలపై ఏనాడూ చర్చలకు పిలవని కేంద్రం చంద్రబాబు చెప్పగానే బనకచర్లపై మాట్లాడుకుందాం రా.. అంటూ తెలంగాణ సిఎంకు కూడా కబురు పెట్టారు. అసలు నీటి సమస్యలు పక్కకు పోయాయి. కొత్తగా బనకచర్లపై కేంద్రం కూడా గంగిరెద్దులా తలూపుతోంది. అసలు ఈ ప్రాజెక్టు సాధ్యమా కాదా అన్న కోణంలో ఎవ్వరూ ఆలోచించడం లేదు. ఆలోచిస్తే ఎక్కడ తమ పీఠాలు కదులుతాయో అని బిజెపి నేతలు భయంతో ఉన్నారు. తెలంగాణ ప్రాజెక్టులపై మాత్రం మాట్లాడడం లేదు. కాళేశ్వరం అక్రమాలపై మాట్లాడిన వారు చర్యలు తీసుకోవడం లేదు. అసలు చంద్రబాబు చేస్తున్న హడావిడి అంతా చూస్తుంటే బనకచర్ల మరో కాళేశ్వరంగా మారడం ఖాయమని చెప్పవచ్చు. కేవలం డబ్బుల కోసమే ఈ ప్రాజెక్టుపై తెగ ప్రచారం చేస్తున్నారని చెప్పవచ్చు. ఎందుకంటే ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల అప్పులపాలైన ఏపీ సర్కారు, బనకచర్ల కోసం మరో రూ. 82వేల కోట్ల అప్పు చేసేందుకు ఎందుకు తెగిస్తోందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అసలు అక్కడ వరద జలాలే లేవని కేంద్ర సంస్థలు చెబుతున్నా.. ఈ ప్రాజెక్ట్ మరో కాళేశ్వరంలా మారి, ఏపీ పాలిట తెల్ల ఏనుగు అవుతుందని అక్కడి ఇరిగేషన్ నిపుణులు, మేధావులు హెచ్చరిస్తున్నా చందరబాబు మాత్రం ఎక్కిడికి వెళ్లినా బనకచర్ల అంటూ తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు. మిగులు జలాలు అంటూ పలవరిస్తున్నారు. దీని వెనుక అసలు కారణం వేరే ఉందనే వాదన వినిపిస్తున్నది. గతంలో తెలంగాణలో కాళేశ్వరం, పాలమూరు–రంగారెడ్డి లాంటి కీలక ప్రాజెక్టులతో పాటు అటు– ఏపీలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ లాంటి భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టి లక్షల కోట్లు సంపాదించిన ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే.. ఇప్పుడు ఈ బనకచర్ల ప్రాజెక్టునూ చేపట్టేందుకు ముందుకు వచ్చినట్లు తెలిసింది. అవసరమైతే తెలంగాణ ప్రభుత్వాన్ని ఒప్పిస్తానని ఆ కాంట్రాక్ట్ సంస్థ ఆఫర్ ఇచ్చినట్లు అక్కడి అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో చర్చ జరుగుతున్నది. మొత్తమ్మీద 40,500 ఎకరాల వ్యవసాయ భూములు, 17 వేల ఎకరాల అటవీ
భూములు సేకరించి, 18 గ్రామాలను ముంచి, 10 లిఫ్టులు పెట్టి, నెలనెలా కరెంట్‌కు వేల కోట్లు– ఖర్చు పెడ్తూ 575 కిలోమీటర్లకు గోదావరి నీళ్లు ఎత్తిపోయడం అసాధ్యమని వేరుగా చెప్పనక్కరలేదు. ఎందుకంటే కాళేశ్వరంలో ఇలాగే జరిగింది. మహాద్భుత కట్టడంగా ఆనాడు కెసిఆర్ ప్రచారం చేసి లక్షకోట్లు తగలేశారు. గోడకేసిన సున్నంలా చేశారు. కేవలం తమవారి, తన పొలాలు పారించుకునేలా కాళేశ్వరం డిజైన్ చేసుకున్నారు. ఈ విమర్శలపై ఆరోపణలు వచ్చినా పెద్దగా విచారణ సాగడం లేదు. కాళేశ్వరంలో ఎవరు ఎంత తిన్నారో కానీ అధికారులు మాత్రం కోట్లకు పడగ లెత్తారు. ఇందులో భాగస్వాములు అయిన అధికారులు ఎసిబికి చిక్కి కేసులు



ఎదుర్కొంటున్నారు. ఊచలు లెక్క పెడుతున్నారు. ఇకపోతే బనకచర్ల పేరుతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసి, శ్రీశైలం నుంచి కృష్ణా నీటిని మళ్లించే ఎత్తుగడ కూడా ఇందులో దాగివుందని స్పష్టమవుతున్నది. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ అవలంబించిన విధానాలనే బనకచర్ల ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు ఫాలో అవుతున్నారని అనిపిస్తోంది. 10 లిఫ్టులు, 38 కిలోమీటర్ల పొడవైన సొరంగాల ద్వారా 575 కిలోమీటర్ల దూరంలో ఉన్న బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌కు గోదావరి నీళ్లను తరలించేలా పీబీ లింక్ ప్రాజెక్టును రూ.82 వేల కోట్లతో నిర్మించాలని ఏపీ నిర్ణయించింది. ఇది అంచనా మాత్రమే. ప్రాజెక్టు పూర్తయ్యే సరికి మొత్తం ఖర్చు రూ.లక్ష కోట్లు– దాటనుంది. ఈ క్రమంలో ఇప్పటికే పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు నీళ్లను తరలించే సెగ్మెంట్ పనులకు టెండర్లను పిలిచేందుకు ఏపీ సర్కారు రెడీ అవుతోంది. పనిలో పనిగా సెగ్మెంట్ పనులను సైతం సమాంతరంగా చేసే అంశంపైనా కసరత్తు చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలక పనులు దక్కించుకున్న ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే బనకచర్ల మెయిన్ వర్క్స్ చేపట్టేందుకు ముందుకు వచ్చి నట్లు తెలిసింది.దాదాపు రూ.50 వేల కోట్ల పనులను అప్పనంగా పంచే ప్రయత్నాలు జరుగుతున్నాయనే చర్చ ఏపీ అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో జరుగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో దాదాపు 56 సబ్ కాంట్రాక్ట్ పనులను ఆనాటి బీఆర్ఎస్ సర్కారు ఇచ్చిందని కాళేశ్వరం కమిషన్ విచారణలో ఇప్పటికే తేలింది. ఇప్పుడు బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలోనూ అదే రీతిలో సబ్ కాంట్రాక్టుల దందాకు తెరలేపు తున్నట్లు తెలుస్తోంది. లక్షల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మించినా ప్రయోజనం ఉండదని మేధావులు సైతు అంగీకరిస్తున్నారు. పోలవరం పూర్తయితే తప్ప నీటి చుక్క కూడా తరలించే పరిస్థితి లేనప్పటికీ చంద్రబాబు మాత్రం బనకచర్ల ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేస్తానని చెప్పడంపై ఏపీలో ఇరిగేషన్ నిపుణులు, మేధావులు, ఆర్థికవేత్తల నుంచి విస్మయం వ్యక్తమవుతోంది. ఈ క్రమం లోనే బనకచర్లకు వ్యతిరేకంగా విజయవాడ కేంద్రంగా ఇటీవల ఆలోచనాపరుల వేదిక పురుడుపోసుకుంది. ఈ మేరకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వేదిక బాధ్యులు మాజీ డీజీపీ ఏబీ వెంకటేశ్వర్రావు, కంభంపాటి పాపారావు, అక్కినేని భవాని ప్రసాద్, టి.లక్ష్మీ నారాయణ ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశారు. ఇప్పటికే 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకు పోయిన ఏపీపై బనకచర్ల ప్రాజెక్టు మరో గుదిబండలా మారబోతోందని, అందుకే ప్రాజెక్టును అడ్డుకోవాలని ప్రజల్ని హెచ్చరిస్తున్నారు. దీనితో అయినా కేంద్రం ఇలాంటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది.

# దరఖాస్తులు పరిశీలించాక కొత్త కార్డులు

### ఆన్‌లైన్‌లో పరిశీలన అయ్యాక జారీ

నిజామాబాద్,జూలై16: ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కొత్త రేషన్ కార్డులు 771 జారీ కానున్నాయి. పాత వాటితో పాటు, కొత్త కార్డుల్లో అదనంగా 1,73,388 మంది సభ్యులను చేర్చారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి కొత్త కార్డులు జారీ చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇది నిరంతర పక్రియ. కొత్త కార్డుల పంపిణీ ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాల తర్వాత లబ్ధిదారులకు ఇస్తాం. ఇప్పటికే పత్రాలు వచ్చాయి. ఆన్‌లైన్‌లో వచ్చే అప్లికేషన్లను పరిశీలిస్తూ వెంటనే జారీ చేస్తున్నాం. ఇంకా జారీ చేస్తాం అని అన్నారు. నియోజకవర్గాల వారీగా మీటింగ్‌లు నిర్వహించి కార్డుల పంపిణీ చేసే అవకాశముందని అధికారులు పేర్కొంటున్నారు. దీనిపై ఉన్నతాధికారుల నుంచి సమాచారం రావాల్సి
ఉందని చెబుతున్నారు. సీఎం సందేశంతో కూడిన లేఖలు ఇప్పటికే డీఎస్‌వో ఆఫీసులకు చేరాయి. కార్డులతోపాటు–, లబ్ధిదారుల సంఖ్య పెరిగిన దృష్ట్యా బియ్యం కోటా పెరగనుంది. ఈ నెలలో కొత్తగా జారీ అవుతున్న కార్డులు, కొత్త సభ్యులకు సెప్టెంబర్ నెలలో రేషన్ బియ్యం ఇస్తారు. ఇప్పటికే ఆగస్టు నెల వరకు 3 నెలల కోటాను జూన్ లోనే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కొత్త కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ సర్కార్ కొత్తగా రేషన్ కార్డులతో పాటు–, ఇది వరకు ఉన్న కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లు చేర్చే పక్రియ చేపట్టింది. గ్రామాలు, టౌన్‌లలో ప్రజా పాలన మీటింగ్‌లు నిర్వహించి అప్లికేషన్లు స్వీకరించారు. దీంతో పాటే మీసేవలో అప్లికేషన్లు తీసుకున్నారు. గత కొన్ని నెలలుగా పాత రేషన్ కార్డుల్లో సభ్యులను చేర్చుటం, కార్డుల జారీ పక్రియ నిర్వహిస్తోంది. అప్లికేషన్లను వెరిఫికేషన్ చేసి అర్హులైన వారికి ఆన్ లైన్‌లో ఎంట్రీ చేసి కార్డులు ఇస్తారు. ఇప్పటికే కొత్త సభ్యులను పాత కార్డుల్లో చేర్చిన వారికి కూడా బియ్యం వచ్చాయి. చాలా



మంది కొన్నేళ్లుగా రేషన్ కార్డుల కోసం, కొత్త సభ్యులను చేర్చుటం కోసం మీసేవాతో పాటు, ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకున్నారు. గ్రామాలకు వచ్చే ప్రజాప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నవించారు. కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో కూడా తమకు రేషన్ కార్డులు ఇప్పించాలని వినతిపత్రాలు ఇచ్చారు. కొత్త కార్డులను జారీ చేయడంతో పాటు–, మెంబర్లను చేర్చడం పై గత ప్రభుత్వం దృష్టి సారించలేదు. దీంతో ప్రతి జిల్లాలో వేలాది సంఖ్యలో అప్లికేషన్లు ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి.

# ముఖం చాటేసిన వర్షాలు

### నైరుతి కానరాక రైతుల్లో ఆందోళన
### వేసిన పంటలు దక్కుతాయా లేదా అన్న భయం

వరంగల్,జూలై16: అనేక జిల్లాల్లో వర్షాలు రైతులను ఊరించి ఉసూరుమనిపించాయి. వానాకాలం సీజన్ ప్రారంభమై 45 రోజులు దాటుతున్నా, సరైన వానలు కురవకపోవడంతో వేసిన విత్తనాలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. మే నెల రెండో వారంలో కురిసిన వర్షాలతో అన్నదాతలు సంతోషపడ్డారు. కొందరు పత్తి విత్తనాలు నాటుకోగా, మరికొందరు వరి నారుమడులు దున్నుకున్నారు. ఇంకొందరు నేరుగా వడ్లు చల్లుకున్నారు. ఆ తర్వాత అడపాదడపా వర్షాలు తప్ప వానలు జోరందుకోవడం లేదు. దీంతో ఈ సీజన్‌లో ఇప్పటి వరకు లోటు– వర్షపాతమే నమోదైంది. వెదజల్లుడు పద్ధతిలో వేసిన వరి పొలాలతో పాటు, నారుమడులు, పత్తి మొక్కలు ఎండే పరిస్థితి వచ్చింది. వాటిని కాపాడుకునేందుకు అన్నదాతలు కష్టాలు పడుతున్నారు. బావి, బోర్లున్న రైతులు నీటి తడులు కట్టుకుంటుండగా, పూర్తిగా వర్షాధారంపైనే పంటలు
వేసిన రైతులు మాత్రం చినుకు పడకపోతుందా అని ఆశగా ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. అనేక
మండలాల్లో లోటు వర్షపాతం నమోదైంది. సాధారణం కంటే తక్కువగా వర్షాలుపడ్డాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొంత భిన్నమైన పరిస్థితి ఉంది. 23 మండలాలకు గాను 11 మండలాల్లో లోటు– వర్షపాతం నమోదైంది. నాలుగు మండలాల్లో సాధారణం కంటే ఎక్కువగా వర్షాలు పడగా, మిగిలిన 8 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. పినపాకలో 46.8 శాతం, కరకగూడెంలో 46.5 శాతం, దుమ్ముగూడెంలో 42.7, మణుగూరులో 34.7 శాతం లోటు– వర్షపాతం నమోదైంది. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల కారణంగా నారుమడులు ఎండిపోతున్న విషయాన్ని బాధిత రైతులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో నాలుగు రోజుల కింద సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని విడుదల చేశారు. రెండ్రోజుల కింద పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని విడుదల చేశారు. నాలుగైదు రోజుల్లో ఆయకట్టు– మండలాల పరిధిలో ఈ ప్రాజెక్టుల ద్వారా విడుదల చేసిన నీరు పంటలకు ఉపయోగపడే అవకాశం ఉంది. ఆయకట్టు– లేని మండలాల్లో మాత్రం పూర్తిగా వర్షాలపైనే ఆధారపడి ఉండడంతో వానలు ముమ్మరంగా కురిస్తే తప్ప పంటలను దక్కించుకునే పరిస్థితి లేదు. సరైన వర్షాలు లేక మొలిచిన పత్తి మొక్కలు వాడిపోతున్నాయి.. మొదట వేసిన విత్తనాలు మొలవకపోవడంతో రెండోసారి వేయాల్సి వచ్చింది. వాన వస్తేనే పెట్టిన పెట్టుబడులైనా వస్తాయని ఆశ పడుతున్నారు. జులై నెల సగం గడిచినా ఆశించిన మేర వర్షాలు పడకపోవడంతో నారు ముదిరిపోతోంది. మరో వారం రోజుల్లో వర్షాలు పడకపోతే నారు పనికి రాకుండా పోతుంది. లక్షలాది మంది రైతుల పరిస్థితి ఇదే విధంగా ఉంది. వానాకాలం ప్రారంభమై నెలన్నర గడిచినా కనీస వర్షపాతం నమోదు కాకపోవడంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. లోటు వర్షపాతం నమోదు కావడం కలవరపెడుతోంది. ప్రస్తుత సీజన్‌లో లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తారని వ్యవసాయ అధికారులు అంచనా వేయగా జులై రెండో వారం గడిచినా 20 శాతం పంటలు కూడా సాగులోకి రాలేదు. ఉమ్మడి మెదక్ జిల్లాలో వరి 3.6 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతుందని అంచనా వేస్తే ప్రస్తుతం 30 వేల ఎకరాలలోపే సాగవుతుంది. 1.20 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని అంచనా వేయగా 60 వేల ఎకరాల్లో మాత్రమే గింజలు విత్తారు. మొక్కజొన్న 30 వేల ఎకరాల్లో అంచనా వేయగా 15 వేలు, కందులు 10 వేల ఎకరాల అంచనాల్లో 3 వేల ఎకరాల్లో మాత్రమే సాగు చేస్తున్నారు. జిల్లాలో జులై రెండో వారం నాటికి 183.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు 155.9 మిల్లీ మీటర్ల వర్షం మాత్రమే కురిసింది. సాధారణ వర్షపాతంలో 27.3 లోటు– వర్షపాతం నమోదైంది.



# దసరా నాటికి ఉప్పల్ ఫ్లై ఓవర్ పూర్తి

### పనుల తీరును పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి





హైదరాబాద్,జూలై16: ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పేనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
బుధవారం ప్రభుత్వం విఫ్ బీర్ల ఐలయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ జాతీయ రహదారిపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన పనులు ఆర్థిక వనరులు, ఇతర కారణాల వల్ల తీవ్ర జాప్యం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం రాగానే ఈ పనులపై ప్రత్యేక దృష్టి సారించి కేంద్ర మంత్రి నితిన్ గట్కారీతో సైతం చర్చలు జరిపి పనుల్లో వేగం పెంచామన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మొన్నటి వరకు పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ను సైతం మార్చి కొత్తవారికి పనులు అప్పగించామని కోమటిరెడ్డి వివరించారు. ప్రత్యేక శ్రద్ధతో పనుల్లో వేగాన్ని పెంచి పరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. నగరంలో పివి ఎక్స్‌ప్రెస్ హైవే తర్వాత అతిపెద్ద ఫ్లైఓవర్ గా పేరున్నదని స్పష్టం చేశారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు–లోకి తీసుకొస్తామని మంత్రి తెలియజేశారు. నిర్మాణ పనులు అర్ధంతరంగా ఆపేయడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతల రోడ్డుపై అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కొన్ని కారణాల వల్ల కారిడార్ పనులు పూర్తి కాలేదని, ఈ విషయంలో ఎవరినీ తప్పు పట్టాల్సిన అవసరం లేదన్నారు. తొలుత నిర్మాణ పనులు చేపట్టిన గాయత్రీ సంస్థ తప్పుకోవడంతో పనులను మరో సంస్థకు అప్పగించామన్నారు. త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసి దసరా నాటికి అందుబాటు–లోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు.

## రోడ్డుపక్కన పసికందు వదిలివేత

### అక్కున చేర్చుకున్న గ్రామస్థులు

జనగామ,జూలై16: జిల్లాలో ఓ దారుణ ఘటన చోటు–చేసుకుంది. కన్నపేగు బంధాన్ని తెంచుకుంటూ.. ఓ తల్లి రోడ్డు పక్కన పసికందును వదిలేసి వెళ్లిపోయింది. పసిబిడ్డ ఏడుపు విన్న స్థానికులు.. స్నానం పోసి అక్కున చేర్చుకున్నారు. పరిసర ప్రాంతాల్లో ఎంత వెతికినా ఆ బిడ్డ తల్లిదండ్రులు కనిపించలేదు. దాంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ముక్కు పచ్చలారని పసికందును బహిరంగ ప్రదేశంలో వదిలేసిన ఘటన జనగామ జిల్లాలో ఇప్పుడు కలకలం సృష్టించింది. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం గ్రామంలో రోడ్డుపై గుర్తుతెలియని మహిళ పసికందును వదిలేసి వెళ్లింది. బుధవారం తెల్లవారుజామున పసిబిడ్డ ఏడుపు వినిపిస్తుండటంతో.. సమీపంలోని స్థానికులు నిద్ర లేచి చూశారు. అప్పుడే పుట్టిన మగ శిశువు రోడ్డుపై గుక్కపెట్టి ఏడుస్తున్నాడు. నడిరోడ్డుపై ముక్కు పచ్చలారని పసికందును చూసి స్థానికులు చలించిపోయారు. గ్రామంలోని ఒక వృద్ధురాలు చిన్నారిని చేరదీసి.. స్నానం చేయించింది. ఖిలాషాపురం గ్రామస్తులు పసిబిడ్డ తల్లిదండ్రుల కోసం చుట్టు–పక్కల
అంతా వెతికినా లాభం లేకపోయింది. బిడ్డకు సంబంధించిన వారు ఎవరూ కనిపించకపోవడంతో గ్రామ పెద్దలు రఘునాథపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నారు. పసిబిడ్డ తల్లిదండ్రుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. చుట్టు–పక్కల వారా? లేదా దూరం ప్రాంతం నుంచి వచ్చి ఇక్కడ వదిలారా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మొత్తానికి ఈ ఘటన రఘునాథపల్లి మండలంలో చర్చనీయాంశంగా మారింది.

## పహల్గామ్ దాడిలో సంచలన విషయాలు

శ్రీనగర్,జూలై16: పహల్గామ్ ఉగ్ర దాడి యావత్తు దేశాన్ని కాకుండా ప్రపంచాన్ని కలవరపాటుకు చేసింది. నలుగురు ముష్కరులు తుపాకులతో చెలరేగిపోయారు. మహిళలు, పిల్లల్ని వదిలేసి భర్తలను చంపేశారు. ఇలా 26 మందిని ఉగ్రవాదులు పొట్టనపెట్టుకున్నారు. ఇక ఈ కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. దర్యాప్తులో భాగంగా ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన స్థానికులను అరెస్ట్ చేశారు. అలాగే సంఘటనాస్థలిలో ఉన్న ప్రత్యక్ష సాక్ష్యులను అధికారులు విచారించారు. అయితే పహల్గామ్‌లో ఉగ్రవాదులు తమ పని పూర్తి చేశాక.. సంతోషంతో గాల్లోకి నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారని ప్రత్యక్ష సాక్షి ఒకరు అధికారులకు వెల్లడించాడు. ఆ దృశ్యాలను ప్రత్యక్షంగా చూసినట్లుగా పేర్కొన్నాడు. ఇక ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. బాట్కోట్ నుంచి పర్వైజ్ అహ్మద్ జోథర్, హిల్ పార్కు నుంచి బషీర్ అహ్మద్ జోథర్‌గా గుర్తించారు. బాట్కోట్, హిల్ పార్క్ రెండు ప్రాంతాలు కూడా పహల్గామ్‌లోనే ఉన్నాయి. విచారణలో ముగ్గురు ఉగ్రవాదుల వివరాలను వెల్లడించారు. ఉగ్రవాదులు... లష్కరే తోయిబాతో అనుబంధంగా ఉన్న పాకిస్థాన్ పౌరులుగా నిర్ధారించారు. హిల్ పార్కులోని ఒక గుడిసెలో ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించారు. ఆహారం, లాజిస్టికల్ మద్దతు అందించారు. ఇక పర్వైజ్, బషీర్‌ను చట్టవిరుద్ధ కార్యకలాపాల (నివార) చట్టం, 1967లోని సెక్షన్ 19 కింద అరెస్టు చేశారు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని దర్యాప్తు అధికారి మీడియాకు తెలిపారు. ఇక ప్రత్యక్ష సాక్షి దర్యాప్తు సంస్థతో కీలక విషయాలు పంచుకున్నాడు. 26 మందిని చంపిన తర్వాత ముగ్గురు ఉగ్రవాదులు వెళ్లిపోతుండగా తనను ఆపారని చెప్పాడు. కల్మా పఠించమని అడిగారని.. తాను స్థానిక యాసలో మాట్లాడడంతో తనను విడిచిపెట్టేశారని పేర్కొన్నాడు. అనంతరం సంతోషంగా నాలుగు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారని చెప్పుకొచ్చాడు. ఇక పర్వైజ్, బషీర్ కొండ దగ్గర నిలబడి.. ఉగ్రవాదుల వస్తువులను చూసుకున్నారని వెల్లడించాడు. కాల్పులు అయిపోయాక.. ముష్కరులు వస్తువులు తీసుకుని వెళ్లిపోయారని పేర్కొన్నాడు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో పర్యాటకుల్ని లక్ష్యంగా చేసుకుని ముష్కరులు దాడి చేశారు. మతం ఆధారంగా దాడి చేశారు. ముస్లిం వ్యతిరేకులను 26 మందిని చంపేశారు. అయితే ఈ దాడిలో నలుగురు ఉగ్రవాదులు పాల్గొన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

## యలమద్ది హాస్పిటల్ వారి సహకారంతో టీబీ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లను అందించిన. డాక్టర్ రాములు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 16 /వైరా (అక్షరంన్యూస్)**

ఏన్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల టీబీ వ్యాధిగ్రస్తులకు యలమద్ది హాస్పిటల్ వారి సహకారంతో డాక్టర్ రాములు న్యూట్రిషన్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాములు మాట్లాడుతూ ఏన్కూరు మండలంలోని ప్రతి గ్రామంలో ప్రధానమంత్రి టిబి ముక్తభారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని వ్యాధి లక్షణాలున్న ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని ప్రతి గ్రామాన్ని టీబీ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిబి నోడల్ అధికారి పద్మా, హెచ్ వి పుష్పారాణి, టీబీ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ వై సురేష్ , ఫార్మసిస్ట్ నీరజ, ల్యాబ్ టెక్నీషియన్ రమణ, హెల్త్ అసిస్టెంట్ దుర్గ ప్రసాద్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా శక్తిపై అవగాహన కల్పించిన గ్రామీణ అభివృద్ధి జిల్లా అధికారి సన్నాసయ్య..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 16 /వైరా (అక్షరంన్యూస్)**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా బుధవారం వైరాలో స్వయం సహాయక సంఘాలకు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గంలోని వైరా కొనిజర్ల ఏన్కూరు జూలూరుపాడు కారేపల్లి మండలాల స్వయం సహాయక సంఘాలకు మహిళా శక్తి పై అవగాహన కల్పించారు. నియోజకవర్గంలో ఎంతమంది మహిళలు ఉన్నారో.. డ్వాక్రా గ్రూపుల్లో సభ్యులు ఎంతమంది చేరారో.. అనే దానిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం మహిళా శక్తి పథకాన్ని ప్రవేశపెట్టిందని ప్రజలందరికీ ఈ పథకం వర్తిస్తుందన్నారు. డ్వాక్రాలో చేరిన ప్రతి మహిళకు మహిళా శక్తి ద్వారా రుణాలు అందించడం జరుగుతుందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జయశ్రీ, ఎంపీడీవో సరస్వతి ఉపాధి హామీ పథకం అధికారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తల్లాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య పరీక్షలు..

**- క్లబ్ అధ్యక్షులు కోదూరు నాగేశ్వరరావు..**




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 16/ తల్లాడ (అక్షరంన్యూస్)**

తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోదూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం నారాయణపురం కోదండరామ ఆలయం దగ్గర ఉచిత షుగర్, బిపి, పల్స్, నిర్ధారణ పరీక్షలు 55 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కోదూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ నారాయణపురంలో ఉచిత పరీక్షలు చేయించుకున్న వారిలో ఒక ముగ్గురికి బీపీ షుగర్లు ఉన్నట్లు నిర్ధారణ కావడంతో గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి పరీక్ష చేయించుకుని మందులు వాడవల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు, డి సి లు పులబాల వెంకటేశ్వర్లు, దగ్గులరాజశేఖర్ రెడ్డి, వేమిరెడ్డి వెంకట్ నారాయణ రెడ్డి, సభ్యులు వేమిరెడ్డి సీతారామిరెడ్డి, నారాయణపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిరిపురం మేజర్‌కు నీరు వెంటనే విడుదల చేయాలి..

**తల్లాడ మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు**

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 16 /తల్లాడ (అక్షరంన్యూస్)**



తల్లాడ స్థానిక దొడ్డ కృష్ణయ్య భవన్లో రైతు సంఘం తల్లాడ మండల కమిటీ సమావేశం అయినాల రామలింగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు మాట్లాడుతూ మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు ఖరీఫ్ సాగుకు సిద్ధమైన రైతులు వరి నారుమళ్ళు సిద్ధం చేసుకుని నారుపోసుకున్నారు. వాతా వరణ పరిస్థితుల ప్రభావంతో వర్షాభావం ఏర్పడి నారు మళ్లు ఎండిపోతున్నాయి.. సీతారామ ప్రాజెక్టు నీళ్ళు ఏన్కూరు వరకు వస్తున్నాయి కానీ పక్కనే ఉన్న సిరిపురం మేజర్ కు నీళ్లు అందించే దాంట్లో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. వెంటనే సిరిపురం మేజర్ కు నీళ్లు విడుదల చేసి నారుమళ్ళకు ప్రాణం పోయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# దమ్మపేటలో ఇందిరా మహిళా శక్తి సంబురాలు ..

**గ్రామీణ మహిళలలో ఉత్సాహం నింపిన వేడుక.వడ్డీలేని రుణాలు రెండు కోట్ల 50 లక్షల విలువైన చెక్కుల పంపిణీ చేసిన..**
**తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శాసనసభ్యులు జారె ఆదినారాయణ**





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 16 (అక్షరంన్యూస్)**

దమ్మపేట : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాల అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండలం మందలపల్లి గిరిజన బాలుర జూనియర్ కళాశాలలో ఓ అద్భుతమైన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల నుండి వచ్చిన డ్వాక్రా మహిళలు వేలాదిగా పాల్గొన్నారు. డ్వాక్రా మహిళల సాంస్కృతిక ప్రతిభకు ప్రాధాన్యతను ఇస్తూ సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు తదితర చక్కని కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో విజేతలకు నిలిచిన డ్వాక్రా మహిళలకు బహుమతులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొని డ్వాక్రా మహిళలకు సుమారు రూ 2 కోట్లు 50 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం గ్రామీణ మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతుల బలోపేతానికి దోహదపడనుంది. ఈ కార్యక్రమంలో ఉన్నత స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటు,

**నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించిన ..**

**తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్**

**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 16/ తల్లాడ (అక్షరంన్యూస్)**

కళ్ళు ముసకపోయిన జగదేశ్ రెడ్డి కళ్ళు తెరచి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేసే పనులు చూసి సిగ్గు తెచ్చుకో వారి గురించి ముందు తెలుసుకో. రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై, జగదీశ్ రెడ్డి స్థాయి దిగజార్చుకుని మాట్లాడిన మాటలు సిగ్గు చేటని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఆరోపి ంచారు. జగదీష్ రెడ్డి శాసనసభ్యుడై ఉండి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై నోరు పారేసుకోవడం ఆయన స్థాయిని ఆయనే దిగజార్చుకోవడం తప్ప, వేరే పనేం లేదని అన్నారు. ఇలాంటి అహంభావం ధోరణి ఉండటంవలనే రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠమే చెప్పారని గుర్తుచేశారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో, ఇందిరమ్మ ప్రభుత్వంపై, మంత్రులపై,



ఎమ్మెల్యేలపై అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ విమర్శలు చేయడమే లక్ష్యంగా, నీచమైన ధోరణి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలకు అన్ని తెలుసు అని, మీరెన్ని కపట నాటకాలు ఆడిన తగిన సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారని వారికి గుర్తు చేశారు. పొంగులేటి సేవా గుణం తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని, కళ్ళు మూసకపోయిన జగదీశ్ రెడ్డి, కళ్ళు తెరిచి పొంగులేటి గురించి తెలుసుకోవాలని దుయ్యబట్టారు. నోరు అదుపులో పెట్టుకో లేదంటే...ఖబర్దార్ జగదీశ్ రెడ్డి అంటూ కాపా సుధాకర్ హెచ్చరించారు.

## ఆపరేటర్ వర ప్రసాద్, ఆశా వర్కర్ మోదుగు సులోచన కుటుంబ సభ్యులకు

**- ఆర్థిక సహాయం అందజేసిన..వైద్యులు**




**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 16/ తల్లాడ (అక్షరంన్యూస్)**

తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా. రాచా శ్రవణ్ కుమార్ , ప్రధాన కార్యదర్శి డా. రమేష్ , ట్రెజరర్ డా. రత్న మనోహర్ , జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కళావతి భాయ్ సమక్షంలో విధి నిర్వహణలో బాధ్యతగా పని చేస్తూ ఆకస్మికంగా మృతిచెందిన డేటా ఎంట్రీ ఆపరేటర్ వర ప్రసాద్, ఆశా వర్కర్ మోదుగు సులోచన కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. వీరి నిబద్ధతగల సేవలకు గౌరవంగా మరియు మద్దతుగా ఈ ర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు చందు నాయక్ , రామారావు , ఎన్‌హెచ్ఎం దుర్గా , అన్ని విభాగాల వైద్యులు మరియు డీఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయ సిబ్బంది కమల్ల రవితేజ, నవీన్, నాగరాజు, కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా ముగిసిన పాశుపతయాగం..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 16 /వైరా (అక్షరంన్యూస్)**



తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహించబడుతున్న పాశుపత యాగం బుధవారం అత్యంత వైభవంగా మహా పూర్ణాహుతితో ముగిసింది ఇట్టి పూర్ణాహుతి కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల ఆచార్యులు పాల్గొని పూర్తి చేశారు. 33 జిల్లాల నుండి వేలాదిగా తరలి వచ్చి కార్యక్రమం విజయ వంతం చేశారు. సుమారు 2000 మంది పైగా అర్చకులు పాల్గొని తెలంగాణా రాష్ట్రం అభివృద్ధిపథం లో కొనసాగాలని రాష్ట్రం లో ప్రథమ స్థానం లో నిలవాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వ పెద్దల ను వేలాది మంది అర్చకులు ఆశీర్వదించారు ముఖ్య అతిథిగా పాల్గొన్న సముద్రాల వేణుగోపాలచారి మాట్లాడుతూ ధూప దీప నైవేద్య అర్చకుల న్యాయమైన కోర్కెలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుండి అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ కార్యదర్శి మరింగంటి భార్గవ చార్యులు కన్వీనర్ అన్నవజ్ఝల ప్రసాద శర్మ యశ్వంత్ శర్మ నందుల ఉదయ్ శర్మ మట్టపల్లి మల్లికార్జున శర్మ ఇంగువ రామకృష్ణ శర్మ కురిమేటి రామ కృష్ణ శాస్త్రి నరేంద్ర చారి నాగేంద్ర చారీ ఇంగువ పూర్ణానంద శర్మ ఇంగువ సంగమేశ్వర ప్రసాద్ చిలక మర్రి స్వామి నాథన్ చిలుకూరి నాగమూర్తి , ఉమేష్ బాజీపేయి ,బుర్ర సుందర్ కుమార చార్యులు తెరల భాను ప్రసాద్ శర్మ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సంక్షేమం..

## వారి సమస్యల పరిష్కారానికి హెచ్ఆర్ అధికారులు కృషి చేయాలి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణి అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ ల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంస్థ ఛైర్మన్ - మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ మరియు డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, ఐఏఎస్ గార్లు సంస్థ కార్మికులకు సంబంధించిన అంశాలపై సమీక్షను నిర్వహించారు. ఈ సంధర్భముగా సంస్థ ఛైర్మన్ %ూ% మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ మరియు డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, ఐఏఎస్ పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో కార్మికులకు సంబంధించిన సమస్యలను జాప్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని, త్వరితగతిన పూర్తి చేయాలని , విధులకు గైర్హాజరు అయ్యే కార్మికులు సక్రమం గా విధులకు హాజరయ్యేలా కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు, ఐఏఎస్ గార్లు 11 ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతొ ఏరియాల వారీగా విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులకు తీసుకునే క్రమశిక్షణాచర్యలపై, కారుణ్య నియామకాల ద్వారా నియామకమైన మహిళా ఉద్యోగులకు నిర్దిష్టమైన పనులను కేటాయించే విషయం పై, పదవీ విరమణ పొందే ఉద్యోగుల సిఎంపిఎఫ్, పెన్షన్ క్లెయిమ్, గ్రాట్యుటీ, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డులు, కారుణ్య నియామకాలు మరియు ఏరియాల వారీగా గల క్వార్టర్స్ వివరాల వంటి అంశాలపై సమీక్షించారు. అలాగే కార్మికుల సంక్షేమనికి సంబంధించి ఎటువంటి ఫైల్స్ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కార్మిక సంక్షేమం విషయం లో ఎటువంటి నిర్లక్షం వహించకూడదు అని చెప్పారు. ఈ సమీక్షా సమావేశం లో సింగరేణి భవన్ నుండి ఛైర్మన్ %ూ% మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్, సింగరేణి ప్రధాన కార్యలయం నుండి డైరక్టర్(పా) శ్రీ గౌతమ్ పొట్రు, ఐఏఎస్ గార్లతో పాటు జిఎం (సి డి ఎన్) %ూ% ఈ డి (కోల్ మూమెంట్) ఎస్ డి ఎం. సుభాని, జిఎం(పర్సనల్) ఇర్ %ూ% పిఎం కవితా నాయుడు, జిఎం(పర్సనల్) ఆర్సి బెనెడిట్ట్ నికోలస్, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ %ూ% సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ సెల్ ఏజీఎం మురళీధర రావు, ఏజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(పర్సనల్) లు కే.అజయ్ కుమార్, కేసా నారాయణ రావు మరియు 11 ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులు మరియు సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్ కోచ్ నాగేందర్ ను అభినందించి జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి ...

**భద్రాద్రి కొత్తగుడెం జిల్లా, జూలై /16 (అక్షరంన్యూస్)**



ఇటివల లక్ష్మీబాయి నేషనల్ ఇన్స్టిట్యూటీ అఫ్ ఫీజికల్ ఎడ్యుకేషన్ కాలేజీ ,గ్వాలియర్ ,ద్వరా డిప్లొమ ఇన్ స్పోర్ట్స్ అనలటిక్స్ ను ఏ గ్రేడ్ లో ఉతీర్ణత సాదించిన అథ్లెటిక్ కోచ్ పి .నాగేందర్ బాబు ను భద్రాద్రి కొత్తగుడెం జిల్లా యువజన మరియు క్రీడల అదికారి ఎం.పరంధామరెడ్డి డిప్లొమ ను ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్బంగా పరంధామ రెడ్డి మాట్లాడుతూ, "ఈ కోర్సు క్రీడా శాస్త్రంలో అత్యంత ఆధునిక అంశాలపై నైపుణ్యాన్ని అందిస్తూ, అథ్లెట్ల ప్రదర్శనను శాస్త్రీయంగా విశ్లేషించేందుకు ఉపయోగపడుతుంది. ఈ తరహా నైపుణ్యాలు నేటి ఆటల ప్రపంచంలో అత్యంత అవసరం. యువత ఈ మార్గంలో ముందుకు సాగితే దేశ క్రీడారంగ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించగలుగుతుంది," అని చెప్పారు. ఇలాంటి ప్రతిభావంతుల సంఖ్య జిల్లా లో మరింత పెరగాలని ఆకాంక్షిస్తూ, ఆయన నాగేంద్ర భవిష్యత్తు విజయాల కోసం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బముగా ద్రోణాచర్య అవార్డ గ్రహీత ఇండియన్ టీం చిఎఫ్ కోచ్ నాగపురి రమేశ్ ,తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరి కె.సారంగపాణి ,జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ ,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అద్యచ్చులు డాక్టరు జి .యుగంధరెడ్డి ,సెక్రటరి రాజెందర్ ప్రసాద లు అభినందించారు .

# మోహిని కుంటలో వన భోజనలకు తరలిన విశ్వ బ్రాహ్మణులు



**రాజన్న సిరిసిల్ల / ముస్తాబాద్/జులై-16(అక్షరం న్యూస్)**

ముస్తాబాద్ మండలం మోహిని కుంట గ్రామంలో ఆషాడ మాసం సందర్బంగా స్థానిక ముత్యాల పోచమ్మ ఆలయం వద్దకు విశ్వ బ్రాహ్మణుల వనభోజనాల కు తరలి వెల్లారు. ఈ సందర్భంగా విశ్వ బ్రాహ్మణ కులస్థులు ఇంటిల్లి పాది తరలివచ్చి దేవాలయ నిర్మాణ ముఖ్య కర్త రుద్రోజు శివ కుమార్ ఆధ్వర్యంలో ఆలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గుడి అవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు అందరూ పాడి పంట లతో, సుఖ సంతోషాలతో ఉండాలని ముత్యాల పోచమ్మ అమ్మ వేడుకునట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో రుద్రోజి శివకుమార్, రుద్రోజి లత, రుద్రోజి హర్ష, రుద్రోజు అంకిత్, రుద్రోజి సత్యనారాయణ, రుద్రోజి నరసింహ చారి, రుద్రోజి భాగ్య, రుద్రోజి శ్రీనివాస్, రుద్రోజి యాదగిరి, రుద్రోజి బాల నర్సయ్య, ఎన్. రాజు , మెరుగు సతీష్ గౌడ్, మెరుగు లింగం. తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదాత ఐలు మల్లేష్కు సంస్మరణ సభ



**ఓదెల/ పెద్దపల్లి జులై 16(అక్షరం న్యూస్)**

తాను చనిపోయి కూడా తన నేత్రాలతో ఇద్దరి అందులకు సూపులు ప్రసాదించిన మృతుడు ఐలు మల్లేష్ గౌడ్ కు ఘనంగా సంస్కరణ సభ నిర్వహించారు ఈ సందర్భంగా మృతి చెందిన ఐలుమల్లేష్ గౌడ్ నేత్రాలను సేకరించిన సదా ఆశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో సంస్కరణ సభ నిర్వహించారు ఈ సందర్భంగా నేత్రదాత కుటుంబ సభ్యులకు జ్ఞాపికను రిటైర్డ్ ఎంఈఓ బోడ కుంటి శంకరయ్య మరియు బోడ కుంటి లక్ష్మీ చిన్న స్వామి మాజీ ఎంపిటిసి చేతుల మీదుగా జ్ఞాపికను కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా సదా ఆశయ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా మానవ శరీర దానం ఎంతో గొప్పదని చాలామందికి తెలియక మానవ శరీరాన్ని మట్టిలో పూడ్చడం గాని కట్టెల్లో కాలబెట్టడం గాని చేస్తున్నారని మృతి చెందిన వెంటనే సదా ఆశయ ఫౌండేషన్ సమాచారం అందించినట్లు అయితే ఎంతోమంది కళ్ళులేని వ్యక్తులకు మృతుడి నేత్రాల నుండి కళ్ళు చూసుకునే భాగ్యం కలుగుతుందని అదేవిధంగా అవయవ దానం చేయడం వల్ల అనేక ప్రాణాలు కాపాడడం జరుగుతుందని అన్నారు తప్పకుండా ప్రతి ఒక్కరు అవయవ దానం నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని అవయవ నేత్రదానం చేయడం వల్ల ఎంతో మందికి మేలు చేసినల అయితావని పునర్జన్మ ప్రసాదించడం అవుతామని తెలియజేశారు కార్యక్రమంలో నేత్రదాత మల్లేష్ గౌడ్ భార్య రాధిక తల్లి భాగ్యలక్ష్మి కుమారులు నిశాంత్ శ్రీశాంత్ కుమార్తె సహస్ర మరియు ఐలు స్వామి నాగపురి రవి ఖ్యాతం మల్లేష్ డాక్టర్ వెంకటేశ్వర్లు తోపాటు అన్న ఐలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ ఘాతానికి గేదె మృతి



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 16/(అక్షరం న్యూస్ :-**

కేసముద్రం మండలం గాంధీ నగర్ గ్రామ శివారు ప్రాంతం లో బుధవారం నాడు సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకులకు ప్రమాదవశాత్తు తెగిపడిన ఎల్ టి విద్యుత్ లైను కు గాంధీనగర్ తండాకు చెందిన భూక్య దేవ తండ్రి,ఆలు గేదె మేతకు వెళ్లి ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గుర్రై చనిపోయింది. అట్టి విషయం విద్యుత్ సిబ్బందికి తెలియపరచగానే విద్యుత్తు బంద్ చేయడం జరిగింది. గేదె విలువ సుమారు 50 వేల రూపాయలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

### ఖబడ్దార్ జగదీష్ రెడ్డి..పోంగులేటి శ్రీనివాసరెడ్డి పై అనుచిత

# వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు..

**మంగాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు గుజ్జర్లపూడి చింటు**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 16/ తల్లాడ (అక్షరంన్యూస్)**




పదవి లో ఉన్నప్పుడు చేపట్టిన సంస్కరణలు, నిర్ణయాలతో పది మందికి మేలు జరగాలని కోరుకునే వ్యక్తి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గుజ్జర్లపూడి చింటు అన్నారు.. అలాంటి వ్యక్తి వ్యక్తి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డి వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించారు.. మంత్రి పోంగులేటి శ్రీనివాసరెడ్డి ఎదుగుదల చూసి ఓర్వలేక చేస్తున్న జగదీశ్ రెడ్డి ఖబడ్దార్..పోంగులేటి చరిష్మా ఏంటో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు, నిత్యం ప్రజలతో మమేకమయ్యే మంత్రి పై నిందలు వేస్తారా, పొంగులేటి శ్రీనన్న పై మరోసారి ఎలాంటి వ్యాఖ్యలు చేసిన ఊరుకునేది లేదని హెచ్చరించారు...

# పారిశుద్ధ్య సిబ్బంది రక్షణ దుస్తులు పరికరాలు తప్పనిసరిగా వాడాలి .. డిప్యూటీ కమిషనర్







**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

విధి నిర్వహణలో పారిశుద్ధ్య సిబ్బంది వ్యక్తిగత రక్షణ దుస్తులు, పరికరాలు తప్పనిసరిగా ఉపయోగించాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక తో పాటు నమస్తే దే( నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టమ్ దే) పురస్కరించుకొని పారిశుధ్య సిబ్బందితో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో బుధవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది తమ శరీరాన్ని పూర్తిగా కప్పే విధంగా దుస్తులు, పాద రక్షలు , రేడియం జాకెట్, టోపీ ధరించాలని అన్నారు. సాధ్యమైనంత వరకు యంత్రాల సహకారంతో పని చేయాలని అన్నారు. సఫాయి మిత్ర లకు ప్రభుత్వం ఆయుష్మాన్ హెల్త్ కార్డులను అందజేస్తూ మరో రూ.5.00 లక్షలు అదనపు భీమా కవరేజ్ కల్పిస్తున్నదని అన్నారు. సఫాయి మిత్ర కుటుంబ సభ్యులకు కూడా ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఆయుష్మాన్ పథకం వర్తించడానికి సరైన డాక్యుమెంట్ లతో ముందుగా నమోదు చేసుకోవలసిన అవసరం ఉన్నందున నగర పాలక సంస్థ సిబ్బందికి సహకరించాలని అన్నారు. కాగా అంతకుముందు వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో చేపట్టిన వివిధ పనులను ఆయన పర్యవేక్షించారు. గౌతమి నగర్ లో వ్యాపారస్తులకు ట్రేడ్ లైసెన్స్ పై అవగాహన కల్పించారు. గౌతమి నగర్ కంపోస్ట్ యార్డ్ వద్ద కొనసాగుతున్న వాల్ ఆర్ట్ పరిశీలించారు. ద్వారకా నగర్ లో స్లమ్ సమాఖ్య సమావేశంలో పాల్గొని తడి చెత్త పొడి చెత్త, రీ సైకిలింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సప్తగిరి కాలనీలోని మహాత్మా జ్యోతిబా పూలే పాటశాల విద్యార్ధులకు స్వచ్చతపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. రామగుండం హౌజింగ్ బోర్డ్ కాలనీలో పిచ్చి చెట్లు , పొదలు తొలగించారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు కుమారస్వామి, కిరణ్ , నాగ భూషణం , ఆర్ ఐ శంకర్ రావు, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్ ,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మడేలయ్య స్వామి బోనాల జాతర రజకుల ఆరాధ్యదైవానికి భక్తుల మొక్కులు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రజకుల కుల ఆరాధ్య దైవమైన శ్రీ మడేలయ్య స్వామి బోనాల జాతరను ఎల్బీనగర్ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా మహిళలు ప్రతి ఇంటి నుండి బోనాలు ఎత్తుకొని, డప్పు చప్పుళ్ళు, శివసత్తుల పూనకాల నడుమ ఊరేగింపుగా అడ్డగుంటపల్లి పల్లి లోని శ్రీ మడేలయ్య స్వామి ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలో స్వామివారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని రజకులు స్వామివారిని కోరుకున్నారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ, "భవిష్యత్తులో మడేలయ్య స్వామి బోనాలను మరింత వైభవంగా, ఐక్యతతో నిర్వహిస్తామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు కొండపర్తి సంజీవ్, మామిడి పోషం, గూడెపూ రామచందర్, మామిడి రాజయ్య, పూసాల రాజయ్య, కొత్తపెల్లి శంకర్, పున్నం సారయ్య,మామిడి కుమార్, మామిడి మహేందర్, మామిడి అశోక్, మామిడి రమేష్, పూసాల శ్రీనివాస్, పూసాల శీను,యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లికి బోనం సమర్పించిన మనాలి ఠాగూర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 16: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు, ఆయన సతీమణి మనాలి ఠాగూర్ బుధవారం గోదావరిఖని ఐబీ కాలనీ పెద్దమ్మ గుడిలో నిర్వహించిన బోనాల ఉత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సబ్బు మల్లయ్య ఆహ్వానంతో జరిగిన ఈ కార్యక్రమంలో, మనాలి ఠాగూర్ గారు పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ, "రామగుండం ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా, పంటలు పండేలా అమ్మవారు ఆశీస్సులు ఇవ్వాలి" అని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు తేజ, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, స్థానిక మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 16/(అక్షరం న్యూస్):-**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రియతమా నాయకులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ ఆయుబ్ ఖాన్, ధన్నసరి మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కోశాధికారి ఎండీ తాజోద్దీన్,తరాల సుధాకర్,పట్టణ మైనార్టీ అధ్యక్షుడు రషీద్ ఖాన్,గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండా సురేష్,బదవత్ శంకర్,మాజీ ఉపసర్పంచ్ రఫీ, నవాజ్ అహ్మద్, రాపోలు శ్రీనివాస్,చెడుపెల్లి ఎలేందేర్,పరకాల కుమార్, బోడ విక్కి,బాధ్య,ఉప్పునూతల శ్రీను, సెవల్,మహేందర్ రెడ్డి,కొొందండ పని,హరి కృష్ణ,ఎండీ సమీర్,ఎండీ రఫీ,సన్నీ,దినేష్,బాల, హనుమ,పిల్లి రమేష్,మహేష్, గొట్టం రమేష్,బాల్ మోహన్, తదితరులు ఉన్నారు.

# పాల్వాయి సంజీవరెడ్డి రెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించిన మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్.



**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 16/(అక్షరం న్యూస్) :-**
కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి సంజీవరెడ్డి మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి, వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన మహబూబాబాద్ బిఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్.ఈ కార్యక్రమంలో కమటం శ్రీనివాస్, బి ఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నీరు అందించని చేతగాని ప్రభుత్వం అక్రమ అరెస్టుల బి ఆర్ ఎస్ నాయకులు



**ఓదెల/ పెద్దపల్లి జూలై 16(అక్షరం న్యూస్)**
వర్షాలు లేక అన్నదాత పడుతున్న అవసరం చూసి కెసిఆర్ ఓదెల కాల్వ శ్రీరాంపూర్ చివరి ఆయకట్టుకు నీరు అందించే విధంగా కాళేశ్వరం కన్నెపల్లి పంపు ఓపెన్ చేసి నీటి విడుదల చేయాలని లేనిపక్షంలో మంత్రుల పర్యటన అడ్డుకుంటామని పిలిపివేయడంతో ముందస్తుగా మమ్మల్ని అరెస్టు చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చేతగాని తనానికి అద్దం పడుతుందని మండిపడ్డారు ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా మంత్రుల పర్యటన సందర్భంగా టిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించడం అమానుషమని అన్నారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఓదెల,కాల్వ శ్రీరాంపూర్ చివరి ఆయకట్టు వరకు రైతులకు కాళేశ్వరం కన్నెపల్లి పంప్ హౌస్ స్టార్ట్ చేసి వెంటనే నీటిని విడుదల చేయాలి అని నేటి మంత్రుల పర్యటన అడ్డుకుంటామని పిలిపునిచ్చిన నేపథ్యంలో ఉదయం అక్రమ అరెస్ట్ చేసి పొత్కపల్లి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.రైతులకు నీరు అందించని చేతగాని ప్రభుత్వం,అక్రమ అరెస్టుల తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. వెంటనే నీటిని విడుదల చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు అరెస్టు అయిన నాయకులు.బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఐరెడ్డి వెంకట రెడ్డి,యువత మండల అధ్యక్షులు మ్యాదగోని శ్రీకాంత్ గౌడ్, మాజీ జడ్పీటీసీ రెడ్డి శ్రీనివాస్ గౌడ్,పోత్కపల్లి మాజీ సర్పంచ్ ఆళ్ల రాజిరెడ్డి,నాయకులు చర్లపల్లి సురేష్ గౌడ్,కనికిరెడ్డి సతీష్,ఐరెడ్డి కిషన్ రెడ్డి,మద్దెల శ్రీనివాస్, గద్దం అజయ్, బీనవేని పరశురాం,శనవేన మొండయ్య, తదితరులు పాల్గొన్నారులి

# సిపిఐ నేతను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**ఎఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ రెడ్డి డిమాండ్**

**మహబూబాబాద్ /కేసముద్రం /జూలై 16/(అక్షరం న్యూస్ ):**



-హైదరాబాదులోని శాలివాహన పార్కులో మార్నింగ్ వాక్ చేస్తున్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కేతావత్ చందు నాయక్ ను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని సిపిఐ మండల నాయకులు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు.బుధవారం నాడు కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో ప్రకటనను విడుదల చేస్తూ చందు నాయక్ ప్రజా సమస్యల పరిష్కారం నిరంతరం ఎర్రజెండా పట్టుకుని పోరాడేవారని అన్నారు.భూ పోరాటంలో తను కీలక పాత్ర పోషించడమే కాకుండా పట్టాలు ఇప్పించేంతవరకు పేద ప్రజలకు అండగా ఉంటూ పోరాటాలు నిర్వహించారన్నారు. ప్రజా పోరాటాలను జీర్ణించుకోలేని దుష్టశక్తులు పగబట్టి మార్నింగ్ వాక్ చేస్తుండగా అకస్మాత్తుగా కారం పొడి చల్లగా క్రింద పడ్డ అతని చాతిపై విచక్షణ రహితంగా గన్నుతో కాల్చి హత్య చేయడం దారుణమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ అధికారులు నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యం

## ప్రభుత్వ నిర్లక్ష్యం ఖరీదు ఎన్నో ప్రాణాలు బలి - సీఎం దగ్గర విద్యాశాఖ ఉన్న ఫలితం శూన్యం

## విద్యార్థులకు కల్తీఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం ఎక్కడ.మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**వికారాబాద్, జులై 16,అక్షరం ప్రతినిధి:**
వికారాబాద్ జిల్లా మర్పల్లి కేజీబీవీ గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు రావడం ఫుడ్ పాయిజాన్ జరిగిందని మర్పల్లి కేజీబీవీ సిరిపురం బాయ్స్ హాస్టల్ లను బుధవారం వికారాబాద్ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సందర్శించి మాట్లాడుతూ..విద్యార్థులు త్వరగా కోలుకోవాలని గురుకులాల్లో తరుచూ ఫుడ్ పాయిజన్ అనేది అభం శుభం తెలియని విద్యార్థుల పాలిట శాపంగా మారిందనిప్రభుత్వ నిర్లక్ష్యం ఖరీదు ఎన్నో ప్రాణాలు బలి అవుతున్నారని అన్నారు.ఫుడ్ పాయిజన్ జరిగిన తర్వాత విద్యార్థులకు సకాలంలో చికిత్స అందించకపోవడంతో ప్రాణాల మీదకు వస్తోందని,విద్యార్థులకు కల్తీ ఆహారం పెడితే జైలుకు పంపిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడ..? ఇప్పుడు ఎవరిని పంపాలి జైలుకు.అని ప్రశ్నించారు.ఫుడ్ పాయిజన్ అయిన వసతి గృహాల్లో అందరు విద్యార్థులకు ముందస్తుగా అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించి, అవసరమైతే ఆసుపత్రికి తరలించి, మంచి వైద్యం అందించాలని కోరుతున్నట్లు తెలిపారు.మాటలే తప్ప చేతలు లేని ముఖ్యమంత్రి నిర్లక్ష్య తీరు వల్ల ఇంకెంత మంది విద్యార్థులు ఆసుపత్రిపాలు కావాలి, ఇంకెందరు ప్రాణాలు కోల్పోవాలోనాటి సంక్షేమ పాఠశాలలు నేడు దుర్భర స్థితికి వచ్చాయి.. దీనికి కారణం ఎవరు..?చేతనైతే గురుకులాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలంటూ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యార్థుల ఆత్మహత్యలు, కల్తీలేని ఆహారం కోసం ధర్నాలు %ల% రాస్తారోకోలు, వసతి గృహాల్లో పిల్లలకు కుక్క కాట్లు, పాము కాట్లు, ఎలుక కాట్లు, కరెంటు షాకులు లాంటి సంఘటనలు సర్వసాధారణమైపోయాయని, ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బి ఆర్ ఎస్ నాయకులు ఎన్ని సార్లు విద్యార్థుల సమస్యలను లేవనెత్తినా, విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ప్రభుత్వాన్ని నిలదీస్తున్నా, పత్రికలు మీడియా ఎన్నిసార్లు తమ గళం వినిపిస్తున్నా.. విద్యాశాఖ మంత్రి లేని మన రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో పర్యవేక్షణ లేదని,రాష్ట్రంలో విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నా.. కొంతమంది ఉపాధ్యాయులు విద్యార్థినులను ఇబ్బంది పెడుతున్నా... చర్యలు మాత్రం లేవని,ప్రభుత్వం ఇకనైనా కళ్ళు విప్పి చూడకుంటే రాష్ట్రంలో విద్యావ్యవస్థ మొత్తం నిర్వీర్యం అయిపోతుంది కాబట్టి ఇప్పటికైనా కళ్ళు తెరిచి పిల్లల భవిష్యత్తు కోసం ఆలోచించాలంటూ తెలిపారు.





# సిపిఐ(ఎం) నాయకులు నంద్రు పద్మారావు మృతి

## -నమ్మిన సిద్ధాంతం కోసం తుది వరకు నిలబడ్డ పద్మారావు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 16 /వైరా (అక్షరంన్యూస్)**
వైరా మున్సిపాలిటీ పరిధిలోని బోడేపూడి కాలనీ సిపిఐ(ఎం) పార్టీ నాయకులు నంద్రు పద్మారావు (55) మంగళవారం రాత్రి గుండె పోటుతో మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన నంద్రు పద్మారావు జీవించినంత కాలం పేదరికం అనుభవిస్తూ కూడా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నమ్మిన సిద్ధాంతం కోసం తుదిశ్వాస విడిచే వరకు ఎత్తిన జెండాను దించకుండా పార్టీ కోసం పనిచేశారు. కెవిపిఎస్ వైరా పట్టణ కార్యదర్శిగా, ప్రజానాట్యమండలి కళాకారుడిగా పనిచేశారు. వైరా పట్టణంలో అనేక చోట్ల జరిగిన ఇళ్ల స్థలాల పోరాటంలో పాల్గొన్నారు. టైలరింగ్ వృత్తి చేసుకుంటూనే ప్రజాశక్తి, నవతెలంగాణ పేపరు బాయ్ గా పనిచేశారు. ఎన్నికలు జరిగిన ప్రతి సందర్భంలో ఆటో మైక్ ప్రచారానికి మండలంలోని అన్ని గ్రామాలకు తిరిగి ప్రచారం చేయడం, కరపత్రాలు పంచడం, కేడర్ కు పార్టీ సమాచారాన్ని అందించడం వంటి బాధ్యతలు తీసుకుని సమర్ధవంతంగా నిర్వహించారు. తనకిచ్చిన బాధ్యతలో పట్టుదలగా పనిచేయడం పద్మారావు నైజం. స్థానికంగా జరిగిన అనేక పోరాటాల్లో అగ్రభాగాన నిలబడిన నంద్రు పద్మారావు మరణం వైరా పట్టణ పార్టీ ఉద్యమానికి, వారి కుటుంబానికి తీరనిలోటు. బుధవారం సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు దెవెంద్ర, జిల్లా కార్యదర్శి వి.సదానందం, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్, పార్టీ వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, రూరల్ కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, కొణిజర్ల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, డివిజన్ కమిటీ సభ్యులు మచ్చా మణి, తూము సుధాకర్ నాయకులు పారుపల్లి కృష్ణారావు, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, గుడిమెట్ల రజిత, బొంతు సమత, గుడిమెట్ల మోహన్ రావు తదితరులు నంద్రు పద్మారావు భౌతికకాయాన్ని సందర్శించి పార్టీ జెండాను కప్పి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేశారు. విరితోపాటు పట్టణ నాయకులు అనుమోలు రామారావు, షేక్ నాగుల్ పాషా, గుమ్మా నరసింహారావు, సంక్రాంతి పురుషోత్తమరావు, యనమద్ది రామకృష్ణ, ఒట్టు సీతారాములు, వెల్లుల మైఖేల్, కొంగర నాగేశ్వరరావు, పిఎన్ఎమ్ నాయకులు చెరుకుమల్లి వెంకటేశ్వరరావు, పూర్ణకంటి రామారావు, చావా కళావతి, తాటి కృష్ణకుమారి, అనసూర్య, దేవబత్తిని వెంకటేశ్వరరావు, షేక్ షావుద్దీన్, బంధువులు, స్నేహితులు కుటుంబ సభ్యులు తదితరులు నివాళులు అర్పించారు. సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ సంతాపం.. సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ కామ్రేడ్ నంద్రు పద్మారావు అకాల మృతికి సంతాపం ప్రకటించింది. కామ్రేడ్ నంద్రు పద్మారావు పార్టీ కట్ల అత్యంత విశ్వాసంగా పని చేశారు. అనేక ఆందోళన పోరాటాలలో పాల్గొన్నారు. ఆయన మృతి పార్టీ ఉద్యమానికి తీరనిలోటు. విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# విద్యార్థులకు శాపంగా మారిన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు..

**ఫీజురియంబర్స్మెంట్ అందని ద్రాక్షేనా..ఫీజు బకాయిలు స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ కోసం రోడ్డెక్కిన విద్యార్థులు..**

**ఫీజులు విడుదల చేయకపోతే చదువులు కొనసాగేదెలా..విద్యార్థుల పట్ల వివక్ష చూపిన ప్రభుత్వాలు మనుగడ సాధించలేదు..**

**ప్లేట్ లతో విద్యార్థులు వినూత్నంగా భిక్షాటన..ప్రభుత్వం దిగి రావాల్సిందే అని రోడ్డు ఎక్కిన విద్యార్థులు విద్యార్థి సంఘాలు..**

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తత పోలీసులకు విద్యార్థి సంఘాల నాయకులకు మధ్య తోపులాట..**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 16 (అక్షరంన్యూస్)**
ప్రభుత్వం విద్యార్థుల బోధనా రుసుములు, ఉపకార వేతనాలను తక్షణమే మంజూరు చేయాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఖమ్మం బుధవారం ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో హలో విద్యార్థి...

చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తత ఏర్పడింది. పోలీసులకు విద్యార్థి సంఘాల నాయకులకు తోపులాట జరిగింది. ఈ సందర్భంగా ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ గత నాలుగేళ్లగా ఫీజు రియంబర్స్మెంట్, ఉపకార వేతనాలను ప్రభుత్వం ఇవ్వడం లేదని, ప్రభుత్వం మారిన, పాలన మాత్రం అలానే ఉందని,విద్యార్థుల పట్ల వివక్ష చూపిన ప్రభుత్వాలు మనుగడ సాధించలేదని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ నాన్ ప్రొఫెషనల్ 2000 కోట్లు, ప్రొఫెషనల్ 4000 కోట్లు గాను పెండింగ్ ఉపకార వేతనాలు ఉన్నాయని,2021 -22 ప్రభుత్వం విడుదల చేసిన బకాయిలు 30%,2022 -23 గాను 20%, 2023 -24 2024- 252025- 26మొత్తం. బకాయిలు ఉండడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు పలుమార్లు నిరవధిక బంద్ నిర్వహించిన ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందనలేదని ఆయన విమర్శించారు.ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందన్నారు.గత నాలుగు ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు ఎక్కువ శాతం ఫీజు రీయింబర్స్మెంట్ పై ఆధారపడి చదువుకుంటున్నారన్నారు, గత నాలుగేళ్లుగా లక్షల సంఖ్యలో బీటెక్ డిగ్రీ విద్య వైద్యం ప్రొఫెషనల్ కోర్సులు కొనసాగిస్తున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ విద్యార్థులు చదివే ఇంజనీరింగ్ కళాశాల కు పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ అందించాల్సిన అవసరం ఉందన్నారు ఈబీసీ మరియు మైనార్టీ ఒక్కొక్క విద్యార్థికి 35000 ఫీజు రియంబర్స్మెంట్ అందించాల్సిన అవసరం ఉందన్నారు డిగ్రీ విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థికి సుమారుగా 18000 నుంచి 35 వరకు అందించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ విద్యా సంవత్సరం నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందని, అన్నారు.మొత్తం 8158 వేల కోట్ల రూపాయలు పెండింగ్ బకాయిలు ఉండడంతో విద్యార్థుల తీవ్రఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఫీజు,రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని, లేని పక్షంలో ఎమ్మెల్యేలు,ఎంపీలు మంత్రులు, ఇళ్లను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ సహాయ కార్యదర్శులు నాగుల మేర మధు శివ నాయక్ వంశీ జిల్లా నాయకులు మనోజ్ సురేష్ పవన్ వెంకటేష్ లక్ష్మణ్ నాగేంద్రబాబు గోపి నరేందర్ పావని మల్లికా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పని చేయాలి

తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ -ఆదర్శ పాఠశాలల్లో విద్యా బోధనకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలి..
పైలెట్ ప్రాజెక్టు క్రింద 11 పాఠశాలలను 2 క్యాటగిరీలుగా అభివృద్ధి చేయాలి.- మార్కెట్ రేటు ప్రకారం ప్రతిపాదనలు తయారు చేయాలి..
స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు..-మధిర నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు
క్రింద 11 ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ తో -కలిసి సమీక్షించిన విద్యా కమిషన్ చైర్మన్..



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూలై 16 (అక్షరంన్యూస్)**

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి బుధవారం సంబంధిత అధికారులతో మధిర నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 11 ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళీ మాట్లాడుతూ, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా మనమంతా ధృడచిత్తంతో పని చేయాలన్నారు. తెలంగాణ విద్యా కమీషన్ తరపున ప్రభుత్వానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రతి మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రవేశ పెట్టాలని సిఫార్సు చేశామని అన్నారు. మధిర నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలని అన్నారు. ప్రతి పాఠశాలలో టీచింగ్ సరిగ్గా జరిగేలా, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం సృష్టించాలని అన్నారు. ఈ దిశలో 11 ప్రభుత్వ పాఠశాలలను గుర్తించినట్లు, అందులో 2 పాఠశాలలను క్యాటగిరి ఒకటి క్రింద, 9 పాఠశాలలను క్యాటగిరి రెండుగా విభజించాలని అన్నారు. క్యాటగిరి 1 లోని రెండు పాఠశాలలను ఎంపిక చేసి, వాటిలో 1000 నుంచి 1200 మంది విద్యార్థులకు సరిపడా తరగతి గదులు, లైబ్రరీ, ల్యాబ్స్, స్పోర్ట్స్, కిచెన్, డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ వంటి వివిధ సౌకర్యాలు పూర్తి స్థాయిలో అందించాలని అన్నారు. క్యాటగిరి 2 లోని 9 ప్రభుత్వ పాఠశాలల్లో కోటి నుంచి 2 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. క్యాటగిరి 1 లో సిరిపురం, జమలాపురం పాఠశాలలను ఎంపిక చేస్తున్నట్లు, వీటిని పూర్తిస్థాయిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ గా అభివృద్ధి చేయాలని విద్యా కమిషన్ చైర్మన్ తెలిపారు. క్యాటగిరి 1 లోని 2 పాఠశాలల్లో 25 నుంచి 30 తరగతి గదులు ఉండేలా చర్యలు తీసుకోవాలని, కార్పోరేట్ స్థాయిలో తరగతి గదులను డిజైన్ చేయాలని, గ్రీన్ బోర్డు, డ్యూయల్ డెస్క్, ఫ్యాన్, లైట్లు ఏర్పాటు చేయాలని, తరగతి గదిలో వెంటిలేషన్ ఉండాలని, విద్యుత్ వైరింగ్ పక్కాగా జరగాలని అన్నారు. పాఠశాలలో పిల్లలు క్లాస్ రూమ్ వెళ్ళే వాక్ వే కలర్ ఫుల్ గా, ఆకర్షణీయంగా ఉండాలని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లో గ్రంథాలయం, ల్యాబ్స్, స్పోర్ట్స్ సౌకర్యాలు కామన్ గా నిర్మించాలని తెలిపారు. పాఠశాలలో కాంపౌండ్ వాల్ తప్పనిసరిగా వుండాన్నారు. పాఠశాల అభివృద్ధి పనుల ప్రతిపాదనలు వేసే సమయంలో ఇంజనీరింగ్ అధికారులు జాగ్రత్తగా ఉండాలని, మార్కెట్ రేటుకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ద్వారా అభివృద్ధి పనులు చేయాలని అన్నారు. ఈ కమిటీలో విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రమే 30 మంది సభ్యులు ఉండాలని, వీరిలో 50 శాతం తప్పనిసరిగా మహిళలు ఉండాలని అన్నారు. పాఠశాల అభివృద్ధి పనులను స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఆమోదించాలని, చెక్కుల ద్వారానే చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు.

పాఠశాలలోని ఒక్కో విద్యార్థి నుంచి నామినల్ గా వేయి రూపాయల ఫీజు వసూలు చేసి స్కూల్ కార్పస్ ఫండ్ సృష్టించాలని, భవిష్యత్తులో ఎటువంటి మరమ్మత్తు పనులు, పాఠశాల నిర్వహణ కోసం ఆ నిధులు వినియోగించాలని అన్నారు. పీఎం శ్రీ, సమగ్ర శిక్ష అభియాన్, ఉపాధి హామీ నిధులను పాఠశాల అభివృద్ధి కోసం వినియోగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు మధిర నియోజకవర్గం పరిధిలో ఉన్న 5 మండలాల్లో ఎంపిక చేసిన 11 ప్రభుత్వ పాఠశాలలను పైలెట్ ప్రాజెక్టు క్రింద సంపూర్ణంగా అభివృద్ధి చేయాలని అన్నారు. దీనిని ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలని అన్నారు. 11 ప్రభుత్వ పాఠశాలలను ఎటువంటి పొరపాట్లు చేయకుండా ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాల ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలని, డిప్యూటీ సీఎం ప్రత్యేక శ్రద్ధతో చేపట్టిన కార్యక్రమంలో ఎటువంటి నిర్లక్ష్యానికి ఆస్కారం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, 11 పాఠశాలల్లో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. క్యాటగిరి 1 లో అభివృద్ధి పనులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. క్యాటగిరి 2 లో ఉన్న 9 పాఠశాలల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను పరిశీలించి నివేదిక తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, విద్యా శాఖ ఈఈ విన్సెంట్ రావు, మండల విద్యా శాఖ అధికారులు, విద్యా శాఖ డిఈ లు, ఏఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖబర్దార్...ఖబర్దార్... జగదీష్ రెడ్డి ఖబర్దార్..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 16 (అక్షరంన్యూస్)**

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కూసుమంచి మండల శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రెస్ మీట్ పెట్టిన నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మద్దులపల్లి మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బైరు హరినాథ్ బాబు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బెల్లం శ్రీనివాస్ . రామసహాయం అరవింద్ రెడ్డి కార్యాలయ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపిపి కొప్పుల అశోక్ వారు మాట్లాడుతూ. జగదీష్ రెడ్డి తక్షణమే మంత్రి కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పొంగులేటి అంటేనే ప్రజల మనిషి అని, మచ్చలేని నాయకుడు అని గుర్తు చేశారు. పదేండ్లు అధికారంలో ఉండి పేదలకు కనీసం రేషన్ కార్డులు కూడా ఇవ్వని బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇస్తుంటే అవాకులు, చెవాలకులు పేలుతున్నారని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండ్లు లేని పేదలకు ఐదు లక్షల రూపాయలతో పేదోడి కల నెరవేరుస్తున్న మంత్రి పొంగులేటి గారిని విమర్శించడం సిగ్గు చేటు అన్నారు. ధరణి పేరుతో లక్షల ఎకరాలను దోచుకున్న బీఆర్ ఎస్ దొంగలు భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ రైతులు, ఆసాములకు మన్ననలు పొందుతుంటే చూసి తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. మంత్రి పై మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.నేడు కూసుమంచి లో జరగబోయే ఇందిర మహిళ శక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఖబడ్దార్ జగదీష్ రెడ్డి...

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు...

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 16 /తల్లాడ (అక్షరంన్యూస్)**



ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి. కిరణ్ కుమార్ మండిపడ్డారు. పదవి లో ఉన్నప్పుడు చేపట్టిన సంస్కరణలు, నిర్ణయాలతో పది మందికి మేలు జరగాలని కోరుకునే వ్యక్తి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి.కిరణ్ కుమార్ అన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీష్ రెడ్డి వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించారు.. మంత్రి పోంగులేటి శ్రీనివాసరెడ్డి ఎదుగుదల చూసి ఓర్వలేక చస్తున్న జగదీశ్ రెడ్డి ఖబడ్దార్.పోంగులేటి చరిత్ర ఏంటో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు, నిత్యం ప్రజలతో మమేకమయ్యే మంత్రి పై నిందలు వేస్తారా, పోంగులేటి శ్రీనన్న పై మరోసారి ఎలాంటి వ్యాఖ్యలు చేసిన ఊరుకునేది లేదని జగదీష్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి. కిరణ్ కుమార్ హెచ్చరించారు.

# జీఎస్టీ సమస్యలకేదీ పరిష్కారం?



కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం కొలువుతీరిన తరవాత ఇటీవల జీఎస్టీ మండలి సమావేశం జరిగింది. అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలు కౌన్సిల్ ముందుకు వచ్చాయి. పన్ను మదింపు, చెల్లింపుల్లో అనవసర వ్యాజ్యాలను నివారించడం కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.కానీ, ముఖ్యమైన సమస్యలకు మాత్రం ఇంకా పరిష్కారం లభించలేదు.జీఎస్టీ మండలి 52వ సమావేశం నిరుడు అక్టోబరులో జరిగింది. ఆ తరవాత ఎనిమిది నెలలకు 53వ భేటీ నిర్వహించారు. ఈ రెండు సమావేశాల మధ్య కాలంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశాలతో పాటు పలు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఆ ప్రభుత్వాల ప్రతినిధులు, మంత్రులు జీఎస్టీ సమస్యలపై లోతుగా అధ్యయనం చేయవలసి ఉంది. వాటన్నింటిపైనా ఆగస్టులో నిర్వహించే 54వ సమావేశంలో చర్చించాలని జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించింది. అయితే, పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కలిగించడం కోసం తాజా సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. 2017-20 మధ్యకాలంలో అవగాహన లేమి వల్ల కొందరు సరిగ్గా పన్ను చెల్లించలేదు. వాటిని 2025 మార్చి 31లోగా చెల్లిస్తే అపరాధ రుసుము, వడ్డీని మాఫీ చేయాలని నిర్ణయించారు. పన్ను మొత్తం తక్కువగా ఉండే చిన్నపాటి కేసుల్లో జీఎస్టీ విభాగాలు ఉన్నత న్యాయస్థానాల్లో అప్పీళ్లు దాఖలు చేయకుండా నివారించాలని యోచించారు. అందుకోసం అప్పీళ్ల దాఖలుకు ద్రవ్య పరిమితులు విధించాలని నిర్ణయించారు. వీటితోపాటు కొన్నిరకాల వస్తువులు, సేవలపై పన్ను తగ్గించారు. కానీ, అత్యంత కీలకమైన నాలుగు సమస్యలు మాత్రం అపరిష్కృతంగానే మిగిలిపోయాయి.జీఎస్టీ మండలి పరిష్కరించాల్సిన సమస్యల్లో అత్యంత ముఖ్యమైనది- పన్నురేట్ల హేతుబద్ధీకరణ. బహుళ రేట్ల పరోక్ష పన్నులు అటు పన్ను చెల్లింపుదారులకు, ఇటు ప్రభుత్వానికి ఇబ్బందిగా మారాయి. చెల్లించాల్సిన పన్నుల్లో స్పష్టత కొరవడటంవల్ల చెల్లింపుదారులకు, ప్రభుత్వ విభాగాలకు మధ్య వివాదాలు తలెత్తుతున్నాయి. దాంతో పన్ను వసూలుకు అంతరాయం కలుగుతోంది. వ్యాజ్యాలూ పెరుగుతున్నాయి. ప్రస్తుతం జీఎస్టీలో ప్రధానంగా 5, 12, 18, 28శాతాలుగా పన్ను రేట్లు ఉన్నాయి. 2017లో జీఎస్టీని ప్రవేశపెట్టినప్పుడు ప్రభుత్వాల దృష్టి ప్రధానంగా ఆదాయాన్ని రక్షించుకోవడంపైనే ఉండేది. కాబట్టి, ఆర్థికవేత్తలు సూచించిన రెండు రకాల రేట్లను కాదని నాలుగు రకాల పన్ను రేట్లను జీఎస్టీ మండలి ఆమోదించింది. ఈ విధానంవల్ల ఇబ్బందులు తలెత్తడంతో పన్ను రేట్ల హేతుబద్ధీకరణ కోసం ఆ మధ్య మంత్రుల కమిటీని ఏర్పాటుచేశారు. ఈ కమిటీ 12, 18శాతం పన్నులను ఏకీకరణ చేయడంపై దృష్టి సారించనుంది.పన్ను చెల్లింపుదారులు ఎదుర్కొంటున్న మరో ప్రధాన సమస్య- 'విలోమ సుంక నిర్మాణం (ఇన్వర్టెడ్ డ్యూటీ స్ట్రక్చర్)'. సరఫరా చేసే ఉత్పత్తులపై విధించే పన్ను కంటే వాటి తయారీకి ఉపయోగించే ముడి సరకులపై పన్ను ఎక్కువగా ఉంటే దాన్ని 'విలోమ సుంక నిర్మాణం'గా వ్యవహరిస్తారు. ఇటువంటి సందర్భాల్లో ముడి సరకులపై చెల్లించిన అధిక పన్నును ట్యాక్స్ చెల్లింపుదారులకు తిరిగి వెనక్కి ఇస్తారు. అయితే ఈ విషయంలో జాప్యం జరుగుతుండటంవల్ల వ్యాపారాలకు ఇబ్బంది కలుగుతోంది. దీన్ని అధిగమించడానికి రెండు మార్గాలున్నాయి. ఒకటి: ఉత్పత్తులపై పన్ను పెంచడం. రెండోది: ముడి సరకులపై పన్ను తగ్గించడం. ఈ విలోమ సుంక నిర్మాణ సమస్య మొబైల్ ఫోన్లు, దుస్తులు, చెప్పులు, ఎరువుల విషయంలో ఎక్కువగా కనిపిస్తోంది. మొబైల్ ఫోన్లపై పన్నును 18శాతానికి పెంచడం ద్వారా సమస్యను పరిష్కరించారు. మిగతా ఉత్పత్తులపై పన్ను పెంచితే వినియోగదారుల నుంచి వ్యతిరేకత వ్యక్తమయ్యే అవకాశముంది. ఈ అంశంపైనా మంత్రుల కమిటీ దృష్టి సారించనుంది.జీఎస్టీ కారణంగా రాష్ట్రాల ఆదాయ వృద్ధి 14శాతం కంటే తక్కువగా ఉంటే... ఆ లోటును అయిదు సంవత్సరాల వరకు భర్తీ చేస్తానని మొదట్లో కేంద్రం హామీ ఇచ్చింది. ఈ పరిహారం చెల్లించడానికి అవసరమైన నిధుల కోసం కొన్ని విలాస వస్తువులు, పొగాకు ఉత్పత్తులపై 'పరిహార సెస్' విధించడానికి ప్రత్యేక చట్టం చేసింది. అలా వసూలైన మొత్తాన్ని గడువు ప్రకారం 2022 వరకు రాష్ట్రాలకు పరిహారంగా అందించింది. అయితే, కొవిడ్ ప్రబలిన 2020, 2021 సంవత్సరాల్లో నిధులు సరిగ్గా సమకూరలేదు. దాంతో కేంద్రం అప్పులుచేసి రాష్ట్రాలకు పరిహారం చెల్లించింది. ఆ రుణాలను తీర్చడం కోసం 2026 వరకు సెస్ వసూలు చేయాలని నిర్ణయించింది. దేశార్థికం వేగంగా ఎగబాకుతుండటంతో పాటు జీఎస్టీ, సెస్ వసూళ్లు పెరుగుతున్నందువల్ల ఈ రుణాలు 2026కు ముందే తీరిపోవచ్చంటున్నారు. అప్పులు తీరిన తరవాత 2026 వరకు వసూలయ్యే సెస్‌ను కేంద్రం, రాష్ట్రాలు పంచుకుంటాయి. అయితే ఆ సెస్‌ను ఆ తరవాత కూడా కొనసాగించాలని, లేదంటే దాన్ని '28శాతం పన్ను' స్లాబులోకి తీసుకువస్తే రాష్ట్రాలకు మరింత ఆదాయం సమకూరుతుందన్న అభ్యర్థనలు వస్తున్నాయి. ఏ విధంగా చూసినా సెస్‌ను రద్దు చేయకపోతే మాత్రం ప్రజలపై భారం పడుతూనే ఉంటుంది.చొరవే కీలకం...'వస్తుసేవలను అంతిమంగా వినియోగించేవారే పన్ను చెల్లించాలి, వినియోగించిన రాష్ట్రానికే పన్ను సమకూరాలి' అనే సూత్రాన్ని అనుసరిస్తూ ప్రవేశపెట్టిన జీఎస్టీ... 'ఒకే దేశం- ఒకే పన్ను' లక్ష్యాన్ని సాకారం చేసింది. ఈ చట్ట నిబంధనలను మరింత సరళతరం చేయడంతో పాటు అన్ని సమస్యలను త్వరగా పరిష్కరించే దిశగా జీఎస్టీ మండలి చొరవ చూపాలి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.20.18 లక్షల కోట్ల వసూళ్లతో జీఎస్టీ కేంద్రం, రాష్ట్రాలకు అతిపెద్ద ఆదాయ వనరుగా నిలిచింది. దానికి సరైన దశ, దిశ నిర్దేశించే బాధ్యత జీఎస్టీ మండలిదే! దేశంలో పెట్రోల్, డీజిల్ తదితర ఉత్పత్తులను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావడం మరో ప్రధాన సమస్యగా మారింది. వీటి ద్వారా రాష్ట్రాలకు 25శాతం మేర ఆదాయం సమకూరుతోంది. అందుకే రాష్ట్రాల విజ్ఞప్తి మేరకు పెట్రో ఉత్పత్తులను మొదట్లో జీఎస్టీ పరిధిలోకి తీసుకురాలేదు. దాంతో కేంద్రం, రాష్ట్రాలు విధించే పన్నుతో వాటి ధరలు విపరీతంగా




## అన్‌లిమిటెడ్ క్లెయిం మొత్తంతో ఐసీఐసీఐ ఆరోగ్య బీమా పాలసీ!




ఎలివేట్ పేరిట ఐసీఐసీఐ లాంబార్డ్ కొత్త ఆరోగ్య బీమా ప్లాన్‌ను ప్రకటించింది. కృత్రిమ మేధ సాయంతో ఇది ఆయా వ్యక్తుల అవసరాలకు అనుగుణంగా ప్లాన్ కవరేజీని సూచిస్తుంది.ఏఐ ఆధారంగా వచ్చిన తొలి బీమా పథకం ఇదే కావడం విశేషం. అపరిమిత క్లెయిం, ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ఏటా హామీ మొత్తం పెరగడం వంటి రైడర్లు దీన్ని మరింత ఆకర్షణీయంగా మార్చాయి.సాధారణంగా ఒక ఆరోగ్య బీమా ప్లాన్ తీసుకున్నప్పుడు హామీ మొత్తానికి లోబడే కంపెనీలు చెల్లిస్తాయి. అంతకు మించి ఖర్చయినా ఇవ్వడం కుదరదు. ఎలివేట్ ప్లాన్‌లో మాత్రం అందుకు భిన్నంగా 'ఇన్ఫనైట్ క్లెయిం ఎమౌంట్' అనే రైడర్‌ను ఎంపిక చేసుకునే అవకాశం ఉంది. తద్వారా పాలసీ వ్యవధిలో ఒకసారి హామీ మొత్తంతో సంబంధం లేకుండా ఆసుపత్రి బిల్లు పూర్తిగా చెల్లిస్తారు.ఉదాహరణకు మీరు రూ.10 లక్షల కవరేజీతో బీమా పాలసీ తీసుకున్నారనుకుందాం. ఆసుపత్రిలో చికిత్స తర్వాత బిల్లు రూ.15 లక్షలు వచ్చింది. అప్పుడు సాధారణ ఆరోగ్య బీమా పాలసీలో అయితే కంపెనీ మీకు రూ.10 లక్షలు మాత్రమే ఇస్తుంది. మిగిలిన మొత్తాన్ని మీరు జేబు నుంచి చెల్లించాల్సిందే. అదే ఎలివేట్‌లో ఉన్న రైడర్‌ను తీసుకున్న వారికి హామీ మొత్తంతో సంబంధం లేకుండా రూ.15 లక్షలు ఐసీఐసీఐ లాంబార్డ్ ఇస్తుంది. అయితే, పాలసీ వ్యవధి మొత్తంలో ఇలా ఒకసారి మాత్రమే క్లెయిం చేసుకొనే అవకాశం ఉంటుంది. ఈ యాడ్-ఆన్‌ను ప్రతి ఏటా పాలసీ రెన్యువల్ సమయంలో జత చేసుకోవాలి. ఒక ఏడాది వద్దనుకుంటే.. తిరిగి ఎప్పటికీ తీసుకునే వీలుండదు.30 రోజులకు వెయిటింగ్ పీరియడ్..ఎలివేట్ పాలసీలో జంప్ స్టార్ట్ ఆప్షనల్ కవర్‌లో భాగంగా ఊబకాయం, హైపర్ టెన్షన్, కరోనరీ ఆర్టరీ డిసీజ్, డయాబెటిస్, ఆస్తమా, హైపర్‌లిపిడెమియా వంటి వ్యాధులకు వెయిటింగ్ పీరియడ్‌ను 30 రోజులకు తగ్గించారు. అయితే, ఈ కవర్‌ను వరుసగా మూడేళ్ల కాలానికి తీసుకోవాల్సి ఉంటుంది.అపరిమిత పునరుద్ధరణ.. రీసెట్ ప్రయోజనం కింద ఎలివేట్ పాలసీని ఎన్నిసార్లైనా పునరుద్ధరించుకోవచ్చు. ఒక ఏడాదిలో హామీ మొత్తం ఒకసారి క్లెయిం చేసుకున్న తర్వాత తిరిగి దాన్ని పునరుద్ధరించుకోవచ్చు. అలా ఎన్నిసార్లైనా చేసుకునే వెసులుబాటు ఉంటుంది.

# భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ నుండి జారిపడ్డ వ్యక్తిని హాస్పటల్ తరలించిన ఎస్సై దికొండ రమేష్





ఓదెల/ పెద్దపల్లి జులై 16(అక్షరం న్యూస్) భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ నుండి ప్రమాదవశాత్తు కిందపడి రెండు కాళ్లు విరిగిన వ్యక్తిని 108 అంబులెన్స్ ద్వారా సుల్తానాబాద్ ఆసుపత్రికి తరలించిన పోత్కపల్లి ఎస్సై ది కొండ రమేష్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పోత్కపల్లి రైల్వే స్టేషన్ లో బుధవారం రాత్రి సికింద్రాబాద్ నుండి సిర్పూర్ కాగజ్నగర్ కు వెళ్తున్న భాగ్యనగర్ ఎక్స్ప్రెస్ లో హైదరాబాదు నుండి మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన మాదాస్ తరుణ్ వయసు 23 తండ్రి పేరు నరసయ్య తన సొంత గ్రామానికి భాగ్యనగర్లో వస్తున్న తరుణంలో పోత్కపల్లి రైల్వే స్టేషన్ కు. రాగానే చివరి భోగిలో ఉన్న వ్యక్తి అందులో నుండి ప్రమాదవశాస్తూ కింద పడడంతో రెండు కాళ్లు పూర్తిగా పోయినయని. బాధితుని 108 అంబులెన్స్ ద్వారా సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని విషయం పోలీసుల ఎస్సై దీకొండ రమేష్ పేర్కొన్న ప్రమాద విషయాన్ని బాధితుని కుటుంబ సభ్యులకు తెలియజేశారని అన్నారు.

## మోరంపూడి శేషమ్మ పార్థివ దేహానికి సందర్శించి,ఘన నివాళులు అర్పించిన.. టిజీ ఐడిసీ చైర్మన్ చైర్మెన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 16 (అక్షరంన్యూస్)

సత్తుపల్లిలి : సిద్దారం గ్రామానికి చెందిన మోరంపూడి శివ రామ కృష్ణ మాతృమూర్తి శేషమ్మ పార్థివ దేహానికి సందర్శించి, టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఘన నివాళులు అర్పించి, కుటుంబ సబ్యులను ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి మరియు మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో బూత్ లెవెల్ ఆఫీసర్ బిఎల్ఓలకు శిక్షణ తరగతులు

- శిక్షణ తరగతులు నిర్వహించిన ఆర్డీవో దామోదర్ రావు, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం /జూలై 16/ అక్షరం న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నందు భారత ఎన్నికల సంఘం బూతు స్థాయి అధికారులకు మంగళవారం జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమంలో భాగంగా భద్రాచలం నియోజకవర్గం 119 బూత్ లెవెల్ ఆఫీసర్ బిఎల్ఓ లకు శిక్షణ తరగతులు ప్రభుత్వ భద్రాచలం డిగ్రీ కాలేజ్ నందు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో దామోదర్ రావు మాట్లాడుతూ బిఎల్ఓ లకు జరుగుతున్న శిక్షణ తరగతులలో భద్రాచలం నియోజకవర్గంలలో ఉన్న బిఎల్ఓ లకు ప్రతి బి ఎల్ వో వారి విధుల పట్ల పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలి ఓటర్కు ఏ విధంగా సహాయం చేయగలరో ప్రతి ఓటరు ఓటర్ లిస్టులో నమోదయ్యే విధంగా చూసుకోవాలని మరణించిన ఓట్లు గాని శాశ్వతంగా గ్రామం నుంచి వెళ్లిపోయిన వారిని ఓటర్ లిస్ట్ లో నుంచి తీసివేసి ఎన్నికల ఓటర్ లిస్ట్ తయారు చేయాలని మంగళవారం బిఎల్ఓ లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిర్ధవార్ బి నర్సింహారావు, సీనియర్ అసిస్టెంట్ వరలక్ష్మి. మాధవి భద్రాచలం తాసిల్దార్ సిబ్బంది, భద్రాచలం బిఎల్ఓలు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సి ఎస్ ఆర్ నిధులతో 65 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టిన మరుగుదొడ్లను ప్రారంభించిన యమ్ యల్ ఏ తెల్లమ్ వెంకట్రావు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జూలై 16 /అక్షరం న్యూస్ : భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దర్శనానికి వచ్చే పర్యాటకులు మరియు భక్తులు అధికంగా తిరిగే కూడళ్ళలో సౌకర్యంగా ఉండేలా టాయిలెట్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం నాడు భద్రాచలం పట్టణంలోని రెవెన్యూ గెస్ట్ హౌస్ ఎదురుగా మరియు కూనవరం రోడ్డులోని డిగ్రీ కాలేజ్ ఎదురుగా సి ఎస్ ఆర్ నిధులతో 65 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టిన మరుగుదొడ్లను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలంలో ప్రతి సంవత్సరం ముక్కోటి ఏకాదశి, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం మహోత్సవాలకు ఖండంతరాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి స్వామివారి తెప్పోత్సవం, ఉత్తర ద్వారా దర్శనం, శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం పట్టాభిషేకం మహోత్సవానికి వస్తూ ఉంటారని, వచ్చిన భక్తులు తప్పనిసరిగా గోదావరిలో స్నానమాచరించిన తరువాతనే స్వామివారి దర్శనం చేసుకుంటారని అన్నారు. భక్తులకు మరియు మహిళలకు సౌకర్యవంతంగా ఉండేలా గోదావరికి వెళ్లే దారిలో మరియు బస్టాండ్ ఎదురుగా, కూనవరం రోడ్ లోని డిగ్రీ కాలేజ్ సమీపంలో టాయిలెట్లు నిర్మాణం చేపట్టి ఈరోజు ప్రారంభించడం జరిగిందని అన్నారు. టాయిలెట్లు నిర్వహణ చేపట్టే సిబ్బంది టాయిలెట్లు ప్రతిరోజు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, భక్తులకు మాత్రం టాయిలెట్ల పరంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, ఐ టి సి అధికారులు శ్యామ్ కిరణ్, చంగల్ రావు కనకమెడల హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజుల మెగా ఆధార్ క్యాంపుకు ప్రజల నుండి విశేష స్పందన

- ఆర్డీవో దామోదర్ రావు



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జూలై 16 /అక్షరం న్యూస్ : బుధవారం నాడు భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు మూడు రోజులపాటు జరిగిన ఈ మెగా క్యాంపు ద్వారా 768 మంది పౌరులు తమ ఆధార్ సంబంధిత సమస్యలను పరిష్కరించు కున్నారని అన్నారు. మూడు రోజులు పాటు నిర్వహించిన ఈ మెగా ఆధార్ క్యాంపు ద్వారా కొత్త నమోదులు 149 మంది ప్రజలు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, అందులో వయోవృద్ధులు,వికలాంగులుట్రాన్స్జెండర్, బయోమెట్రిక్, ఇతర అప్డేట్లు జనన తేదీ సవరణలు ఆధార్ రద్దు కేసులు,సాధారణ ఎంక్వయిరీలు, మరియు మొత్తం 619 సమస్యలను పరిష్కరించడం జరిగిందని ఆర్డిఓ తెలిపారు. మూడు రోజులపాటు నిర్వహించిన ఈ మెగా ఆధార్ క్యాంపుకు 983 మంది ప్రజలు వచ్చారని ఆయన తెలిపారు. వారిలో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వారికి, ధ్రువీకరణ పత్రాలు తీసుకొని మీసేవ కేంద్రాల ద్వారా ఆధార్ నవీకరణ చేసుకోవాలని సూచించడం జరిగిందని, చాలా రోజులుగా పరిష్కారానికి నోచుకోని ఎన్నో ఆధార్ సమస్యలను ఈ ఆధార్ కేంద్రం ద్వారా పరిష్కరించబడ్డాయని అన్నారు. ఈ కార్యాక్రమం ద్వారా ప్రజలకు నేరుగా సేవలు అందించడం ద్వారా వారి సమస్యలు తక్షణమే పరిష్కరమయ్యాయని అన్నారు. ఇంకా ఆధార సవరణలు లేదా ఆధార్ ఆధారిత సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేయవలసిన వారు తమ మండలాల్లో ఉన్న ఆధార్ కేంద్రాలను సంప్రదించవచ్చని, దుమ్ముగూడెం పంచాయతీ కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయం, చర్ల ఎంపీడీవో కార్యాలయం తాసిల్దార్ కార్యాలయం, భద్రాచలం బ్యాంకులు, పోస్ట్ ఆఫీసులు మరియు త్వరలో పంచాయతీ కార్యాలయంలో ఆధార్ సేవలు అందుబాటులోకి రానున్నాయని, అవసరమైతే బూర్గంపాడు మరియు భద్రాచలం దగ్గరలోని స్కూల్ ఆధార్ బృందాన్ని సంప్రదించవచ్చని అన్నారు. మెగా ఆధార్ క్యాంపును విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన భద్రాచలం ఇన్చార్జి తాసిల్దార్ డానియల్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ ఆఫీస్ ఏవో రాజేంద్రనాథ్, వంశి డిస్టిక్ మేనేజర్ స్కూల్ ఆధార్, భూక్య మోహన్ టెక్నికల్ పర్సన్, సత్యేంద్ర కుమార్ టెక్నికల్ మేనేజర్, కుమార్ కంప్యూటర్ మాన్ హెూల్డర్ మరియు సబ్ కలెక్టర్ కార్యాలయం సిబ్బంది మెగా క్యాంప్ విజయవంతం అవ్వడానికి సహకరించిన ప్రజలకు ప్రత్యేకంగా అభినందించారు.

## ఆధార్ మెగా క్యాంపు తేదీలను పొడిగించాలి....

- సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జులై 16 /అక్షరం న్యూస్ : భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న మెగా ఆధార్ కార్డు క్యాంపు తేదీలను పొడిగించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం కేంద్రంగా ఏర్పాటు చేసిన మెగా ఆధార్ కార్డు క్యాంపునకు చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం,బూర్గంపాడు 4 మండలాల ప్రజలు ఆధార్ సమస్యలు పరిష్కారం కోసం అధిక సంఖ్యలో హాజరు కావడం వల్ల ఇంకా అనేకమందికి ఆధార్ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. ఆధార్ కార్డులో పేరు, డేట్ ఆఫ్ బర్త్ మార్పులు, చిరునామా మార్పులు, పిల్లలకు కొత్త ఆధార్ కార్డు మొదలగు సమస్యలపై ప్రజలు అధిక సంఖ్యలో ఆధార్ క్యాంపుకు హాజరు కావడం జరిగిందని అన్నారు. ఆధార్ అప్డేట్ కొరకు క్యాంపుకు వచ్చిన వారికి ఇతర రెవెన్యూ సర్టిఫికెట్లు అవసరం కావడంతో వెనదిరిగి వెళ్ళిపోవాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. అందుకోసం ఆధార్ మెగా క్యాంపును మరో మూడు రోజులు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. క్యాంపు నిర్వహించి వదిలేయకుండా సబ్ కలెక్టర్ ఆఫీస్ కేంద్రంగా నిరంతరంగా ఆధార్ కేంద్రాన్ని నిర్వహించాలని ఆయన కోరారు.

## పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- జిల్లా కాంగ్రెస్ మహిళా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి లక్ష్మి ప్రభాకర్



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జూలై 16 :

పేద ప్రజల కళ్ళల్లో ఆనందాన్ని కాంగ్రెస్ ప్రజా పాలన చూస్తుందని జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోరెడ్డి లక్ష్మీ ప్రభాకర్ అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూప్రభుత్వం ఏర్పడి సంవత్సరన్నర కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ పేద ప్రజల మన్నులను కాంగ్రెస్ ప్రభుత్వం పొందుతుందని అన్నారు. ప్రజలకు తెల్ల రేషన్ కార్డుపై ఉచిత సన్న బియ్యం పంపిణి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రెండు లక్షల రుణమాఫీ,విద్యార్థులకు విద్యాభివృద్ధికి, ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా కాంగ్రెస్ ప్రభుత్వం చెరగని ముద్ర ఆమె అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్న రేవంత్ రెడ్డి ఆలోచన విధానానికి కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలు సుభిక్షంగా ఉంటున్నారాని ఆమె అన్నారు. బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక లేనిపోని అబండాలను ప్రభుత్వం పై వేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని తప్పుడు ఆలోచనలతో చూస్తున్న వారి ప్రచారాలను కాంగ్రెస్ నాయకులు సమర్థవంతంగా తిప్పి కొట్టాలని వారు కోరారు. కుటుంబ పాలన తో పేద ప్రజలను ఏనాడు పట్టించుకోని బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో నూకలు చెల్లినాయని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి చేరే విధంగా ప్రచారాలను ముమ్మరంగా చేయాలని, ప్రతి కార్యకర్త ఒక సైనికుల పనిచేయాలని ఆమె ఆకాంక్షించారు

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 16 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం ఫీడర్లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం సమయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుంది ఏఈ రాయల ప్రసాద్ తెలిపారు. అవును అన్నారుగూడెం గోపాలపేట ,నరసింహరావుపేట మరియు లక్ష్మీ నగర్ గ్రామాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు ప్రజలు రైతులు సహకరించాలని ఏఈ రాయల ప్రసాద్ కోరారు.

## గుండ్ల పార్వతమ్మ కి నివాళులర్పించిన కాపా సుధాకర్

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 16 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన గుండ్ల పార్వతమ్మ గ దశదిన కార్యక్రమం వారి స్వగృహం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ హాజరై పార్వతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులందరికీ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండ్ల వెంకటేశ్వర్లు, ఇసినేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం...





- ఇది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం..
- ఇందిరమ్మ పాలన లో పేదల ఆశలకు నిజమైన భరోసా..
- మహిళా స్వయం శక్తి సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ...

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 16 (అక్షరంన్యూస్)

ఇందిరా మహిళా శక్తి సంబరాల సభలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలో దమ్మపేట మండలం దమ్మపేట గ్రామంలో గిరిజన జూనియర్ కళాశాల మైదానం లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం నుండి అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో అన్నపురెడ్డిపల్లి, అశ్వరావుపేట, దమ్మపేట, చంద్రుగొండ మరియు ములకలపల్లి మండలాల మహిళా స్వయం శక్తి సంఘాలకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన సభకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన మరియు మహిళా శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల శాఖ అధికారిణి స్వర్ణలత లేనినా అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలో మహిళా స్వయం శక్తి సంఘాలు మరియు అంగన్వాడి కేంద్రాల ద్వారా మహిళల అభ్యున్నతకి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు మహిళలకు అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారత కోసం ప్రభుత్వం చారిత్రక నిర్ణయాలు తీసుకుంటోంది అన్నారు. వడ్డీ లేని రుణాలు తో పాటు, మహిళల కోసం ప్రత్యేకంగా తీసుకువచ్చిన బీమా భద్రత పథకాలు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సబ్సిడీ బియ్యం వంటి పథకాలు నిజమైన సంక్షేమ పాలనకు నిదర్శనం, అని తెలిపారు .గత ప్రభుత్వం పాలనలో ఎనిమిది లక్షల కోట్ల అప్పు తెచ్చి కాళేశ్వరం, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి ప్రాజెక్టులు ఎంతో అద్భుతం అని చెప్పిన అవి ఏ పేదవాడికి ఉపయోగపడలేదని, పేదల జీవితాల్లో అసలు మార్పే రాలేదన్నారు. ఏ రాష్ట్ర ప్రభుత్వము చేయని విధంగా ప్రజల దీవెనలతో ఈ రోజు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆడబిడ్డలకు భరోసా ఇచ్చే ప్రభుత్వంగా రూపాంతరం చెందింది, అని అన్నారు. గత ప్రభుత్వం 3075 కోట్లు పావలా వడ్డీకి సంబంధించిన బకాయిలు చెల్లించలేదని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాతరాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకూ 865 కోట్లు పావల వడ్డీ కింద మహిళా సంఘాల ఖాతాల్లో జమ చేశామన్నారు. అదేవిధంగా, మహిళా సభ్యుల బీమా పథకాన్ని పునరుద్ధరించి, సహజ మరణానికి రూ.2 లక్షలు, ప్రమాద మరణానికి రూ.10 లక్షల బీమా భద్రత కల్పించినట్లు చెప్పారు.గత పాలనలో 18%-%60 ఏళ్ల వయస్సులో మాత్రమే మహిళా స్వయం శక్తి సంఘాల్లో సభ్యత్వం ఉండేదని, ఇప్పుడైతే 15%-%65 ఏళ్ల మహిళలు సభ్యులయ్యే అవకాశం కల్పించినట్లు మంత్రి తెలియజేశారు. ఇది లక్షలాది మంది మహిళలకు లబ్ధి చేకూరుస్తుందని చెప్పారు.పేదలకు ఇళ్ల నిర్మాణం ప్రధాన ప్రాధాన్యతగా తీసుకున్న ప్రభుత్వం మొదటి విడతలో అశ్వరావుపేట నియోజకవర్గానికి 4,500 ఇళ్లను మంజూరు చేసిందన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా ముందుకు సాగుతామని వెల్లడించారు.అలాగే, మహిళల అభివృద్ధికి దోహదపడేలా వెయ్యి సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా సంఘాల పేరుపై బస్సుల కొనుగోలు వంటి ఆవిష్కరణాత్మక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ఈ ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యమని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం పేదవాడి పొట్ట నింపుకునే తెల్ల కార్డు ఇవ్వడం మర్చిపోతే ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వం రేషన్ కార్డ్ మాత్రమే కాకుండా దొడ్డు బియ్యం స్థానంలో ఆడబిడ్డలకి సన్నబియ్యం ఇస్తామని చెప్పి ఇస్తున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో తాటాకు ఇల్లు ఉండే ప్రతి గూడాన్ని ప్రత్యక్షంగా చూసి పేదవాడి బాధలు ఆవేదనను తీర్చే విధంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. చాలా సంవత్సరాలుగా గిరిజన ప్రాంతంలో గిరిజనులు గిరిజన ఇతరులు సాగు చేస్తున్న పోడు భూమి దారులను ఇబ్బందులకు చేయవద్దని అధికారులు అత్యుత్సాహంతో వారిని ఇబ్బందులకు గురి చేస్తే ఉపేక్షించేది లేదని మంత్రి తెలిపారు. పేదవాడికి సాయం చేసే, వాడికి అండగా ఉండి పేదవాడి కన్నీరు తుడిచే ప్రభుత్వం పేదోడికి భరోసా ఇచ్చే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని మంత్రి అన్నారు.





### మహిళల అభివృద్ధికే ప్రభుత్వం కట్టుబడి ఉంది

అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ ..

మహిళా శక్తి మహిళల సాధికారతను లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది అన్నారు. గడపగడపకు నూతన ఇళ్లు నిర్మించి 'ఇందిరమ్మ రాజ్యం'ను తిరిగి తీసుకొస్తున్నాం, అని వివరించారు. "భూముల విషయంలో సంవత్సరాలుగా ఎదురవుతున్న సమస్యలకు భూభారతి ద్వారా ప్రక్షాళన స్థిరమైన పరిష్కారాలను తీసుకొస్తున్నాం తెలిపారు . దీనివల్ల రైతులకు, పేదలకు ఎంతో ఊరట కలిగింది అన్నారు. ఈ మారుమూల గిరిజన ప్రాంతమైన అశ్వరావుపేట నియోజకవర్గానికి ఇతర ప్రాంతాల కంటే ఎక్కువగా ఇళ్లు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహిళా సంఘాల అభివృద్ధి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా శక్తి పథకాల అమలు జరుగుతోందని తెలిపారు.ఇది కేవలం శుభారంభం మాత్రమే. రాబోయే రోజుల్లో మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి మరిన్ని అవకాశాలు కల్పించబోతున్నాం అన్నారు.అనంతరం అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలోని 219 మహిళా స్వయం శక్తి సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం 21.5 కోట్లు, 3255 స్వయం శక్తి సంఘాలకు వడ్డీ లేని రుణాల క్రింద 3.23 కోట్లు మరియు రుణబీమా కింద 9 స్వయం శక్తి సంఘాలకు ఆరు లక్షల 88 వేల రూపాయల చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందించారు. అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలోని నూతనంగా మంజూరైన కొత్త రేషన్ కార్డులు 1393 మంత్రి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, డీఎస్ఓ రుక్మిణి, దమ్మపేట తాసిల్దార్ భగవాన్ రెడ్డి మరియు మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఖిలాషాపూర్‌లో పసికందుకలకం

- పోలీసులకు సమాచారం అందించిన గ్రామస్తులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూలై 16:

తల్లి పొత్తిల్లో ఉండాలిన పసికందును దుప్పట్లో చుట్టి రోడ్డుపై వదిలి వేసిన అమానవీయ సంఘటన జనగామ జిల్లా రఘునాదపల్లి మండలం ఖిలాషాపూర్ లో బుధవారం చోటుచేసుకుంది. సాంకేతిక పరిజ్ఞానంతో సమాజం కొత్త దంతలు తొక్కుతున్న ప్రస్తుత తరుణంలో మానవతా విలువలు మంట కలుస్తున్నాయి.... తల్లి పొత్తిల్లో వెచ్చగా ఉండాల్సిన నవజాత మగ శిశువును దుప్పట్లో చుట్టి గుర్తు తెలియని కర్కోటక పెద్దలు ఖిలాషాపూర్ లో ని రోడుపై వదిలి వెళ్ళడం, ఇందుకు ఉదాహరణగా పిలుస్తుందనటంలో ఎలాంటి సందేహం లేదనిపిస్తుంది. ఉదయం పూట పసికందు ఏడ్పులు వినబడంతో ఆ చుట్టు పక్కల ఉన మహిళలు వెళ్ళి చూడగా దుప్పట్లో చుట్టిన పసికందు కనబడగా అవాక్కయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ డి.నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, పసికందును మొదటగా రఘునాథపల్లి పిహెచ్ సి కి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించి, మెరుగైన చికిత్స కోసం జనగామలోని మహిళా శిశు. ఆరోగ్య కేంద్రంకు తరలించారు. అనంతరం వారు చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, చైల్డ్ హెల్ప్ లైన్, ఐసీడీఎస్, ఆరోగ్య శాఖ అధికారులు నవజాత శిశువు దగ్గరకు చేరుకున్నారు. అధికారులు అందరూ సమన్వయంతో వ్యవహరించి నవజాత శిశువుకు రక్షణ చేపట్టారు. ఎంసీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మధుసూదన్, పిల్లల డాక్టర్ ఉదయ్ పర్యవేక్షణలో శిశువుకు బేసిక్, స్క్రిని టెస్టులు చేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డిఫ్లోరెన్స్, డిసిపివో రవికాంత్ కో-ఆర్డినేటర్ రవికుమార్. ఐసీడిఎస్ సూపర్వైజర్ సరస్వతి. అంగన్వాడీ టీచర్లు రేణుక. రుషేంద్ర. ఆశ వర్కర్ శాంత తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి పై ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఖండించిన ఎర్రి కృష్ణారావు..

- తల్లాడ మండల కిసాన్ సెల్ అధ్యక్షులుఎర్రి కృష్ణారావు..
- జగదీష్ రెడ్డి తక్షణమే మంత్రి కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసిన..ఎర్రి కృష్ణ రావు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 16/ తల్లాడ (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఖండించిన తల్లాడ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు..జగదీష్ రెడ్డి తక్షణమే మంత్రి కి క్షమాపణ చెప్పాలని ఎర్రి కృష్ణ రావు డిమాండ్ చేశారు. పొంగులేటి అంటేనే ప్రజల మనిషి అని, మచ్చలేని నాయకుడు అని గుర్తు చేశారు. పదేండ్లు అధికారంలో ఉండి పేదలకు కనీసం రేషన్ కార్డులు కూడా ఇవ్వని బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇస్తుంటే అవాకులు, చెవాలకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండ్లు లేని పేదలకు ఐదు లక్షల రూపాయలతో పేదోడి కల నెరవేరుస్తున్న మంత్రి పొంగులేటి ని విమర్శించడం సిగ్గు చేటు అన్నారు. ధరణి పేరుతో లక్షల ఎకరాలను దోచుకున్న బీఆర్ ఎస్ దొంగలు భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ రైతులు, ఆసాములకు మన్ననలు పొందుతుంటే చూసి తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. మంత్రి పై మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని తల్లాడ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కృష్ణారావు హెచ్చరించారు.

## గుత్తా శ్రీనివాసరావు కి నివాళులు అర్పించిన.. టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 16 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: నారాయణపురం గ్రామంలో ఇటీవల మరణించిన వెంపటి చంద్రం అల్లుడు గుత్తా శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## ఆలపాటి సావిత్రమ్మకి ఘన నివాళులు అర్పించిన...టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూలై 16 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: కాకర్లపల్లి గ్రామానికి చెందిన ఆలపాటి సావిత్రమ్మ దశ దిన కర్మ లో పాల్గొని, వారి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, కుటుంబ సబ్యులను పరామర్శించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## బొలుసు సరస్వతి కి టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా ఘన నివాళి ..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 16 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: పట్టణం లో ఇటీవల మరణించిన బొలుసు సరస్వతి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు... ఈ కార్యక్రమంలో మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# బాలీవుడ్‌లో 'కిల్' సినిమా

**'కిల్'తో బెల్లంకొండ**



బాలీవుడ్‌లో 'కిల్' సినిమా గురించి మాట్లాడుకోని మూవీ లవర్ ఉండడు. ఈ యాక్షన్ థ్రిల్లర్ ఒక రైలు జర్నీలో జరిగే డ్రామాగా ప్రేక్షకులను కట్టిపడేసింది. లక్ష్య , రాఘవ్ జుయాల్ తమ నటనతో మాయ చేయగా, దర్శకుడు నిఖిల్ నగేశ్ భట్ ఈ కథను అద్భుతంగా తీర్చిదిద్దారు. రాత్రి సమయంలో రైలులోకి దూసుకొచ్చిన దొంగలు, దోపిడీ, హత్యలతో అల్లకల్లోలం సృష్టిస్తే.. ఒక ఆర్మీ ఆఫీసర్ వాళ్ళను ఎదుర్కొని చావు దెబ్బ తీస్తాడు. ఈ థ్రిల్లింగ్ కాన్సెప్ట్‌తో సినిమా తెరకెక్కి, బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. కరణ్ జోహార్ నిర్మాణంలో వచ్చిన ఈ చిత్రం లాభాల వర్షం కురిపించింది. థియేటర్లలో హిట్ అయిన ఈ సినిమా, ఓటీటీలోనూ సంచలనం సృష్టించింది. ముఖ్యంగా సినిమాలోని కొన్ని స్టంట్‌లు నెటిజన్లను ఫిదా చేశాయి. అప్పట్లో ఈ సినిమాను తెలుగు, తమిళంలో రీమేక్ చేయాలని నెటిజన్లు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. కానీ, అప్డేట్స్ ఏమీ రాలేదు. ఇప్పుడు తాజాగా, తెలుగు సినీ వర్గాల్లో ఓ గుసగుస వినిపిస్తోంది. యంగ్ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ ఈ 'కిల్' రీమేక్‌లో నటించబోతున్నాడని టాక్ వినిపిస్తోంది. దర్శకుడిగా రమేశ్ వర్మ పేరు వినిపిస్తోంది. ప్రస్తుతం రమేశ్ వర్మ, లారెన్స్‌తో 'కాల భైరవ' అనే పాన్-ఇండియా ప్రాజెక్ట్‌లో బిజీగా ఉన్నాడు. కానీ, ఆ సినిమా కాస్త ఆలస్యం కావొచ్చని, అందుకే ఈ గ్యాప్‌లో 'కిల్' రీమేక్‌ను బెల్లంకొండతో పట్టాలెక్కించాలని ప్లాన్ చేస్తున్నారట. రమేశ్ వర్మ ఇప్పటికే ఈ సినిమా రీమేక్ హక్కులను సొంతం చేసుకున్నట్లు తెలుస్తోంది. రమేశ్ వర్మ గతంలో 'ఒక ఊరిలో'తో దర్శకుడిగా మొదలై.. 'రైడ్', 'రాక్షసుడు' వంటి సినిమాలతో మంచి పేరు తెచ్చుకున్నాడు. కానీ, 'ఖిలాడీ'తో బోల్తా కొట్టాడు. దీంతో, 'కిల్' రీమేక్‌ను ఆయన ఎలా హ్యాండిల్ చేస్తాడనే చర్చ నడుస్తోంది. 'కిల్' సినిమా అంటే విపరీతమైన హింస, యాక్షన్ , స్టంట్స్ కాంబినేషన్. ఈ హై-ఇంటెన్సిటీ సన్నివేశాలను రమేశ్ వర్మ సమర్థవంతంగా తెరకెక్కిస్తాడా అనే సందేహం కొందరిలో ఉంది. ఇదిలా ఉంటే బెల్లంకొండ శ్రీనివాస్ సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్నాడు.. ఈ క్రమంలోనే ఈ యాక్షన్ థ్రిల్లర్ రీమేక్‌కు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# నిజాయితీతో ప్రజలకు సేవలందించి ఉన్నత స్థాయికి ఎదగాలి....




- **జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
- **ఖమ్మం ఐ.టి. హబ్ లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి డిజిటల్ ఇండియా మోడల్ సి.ఎస్.సి. శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూలై 16 (అక్షరంన్యూస్)

నిజాయితీతో ప్రజలకు సేవలందించి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సిఎస్సి శిక్షణ పొందుతున్న ఎస్.హెచ్.జి. మహిళలకు సూచించారు.ఖమ్మం ఐ.టి. హబ్ లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి డిజిటల్ ఇండియా మోడల్ సి.ఎస్.సి. శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం సందర్శించారు. జిల్లాలో 153 మంది స్వశక్తి మహిళా సంఘాల సభ్యులకు శిక్షణలో భాగంగా మొదటి విడత 70 మందికి తరుణి హాట్ సెంటర్ లో శిక్షణ ఇవ్వగా, మిగతా వారికి ఐ.టి. హబ్ లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ద్వారా ఈడిపి., ఐటీ స్కిల్స్ పైన శిక్షణ కల్పించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి కామన్ సర్వీస్ సెంటర్ శిక్షణ పూర్తి చేసుకుని గ్రామాలలో వ్యాపారవేత్తలుగా కెరియర్ ప్రారంభించ నున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. సాంకేతికత విపరీతంగా పెరిగిందని, ప్రస్తుతం ఫోన్ ద్వారా ప్రతి ఒక్కరికి టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందని, పట్టణాలకు మాత్రమే పరిమితం కాదని అన్నారు. కామన్ సర్వీస్ సెంటర్ సేవలను మరింత విస్తరించవచ్చని అన్నారు. ఆధార్ కార్డ్ అప్ డేట్, బ్యాంకింగ్ సేవలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు, రవాణా టికెట్ బుకింగ్, పాస్ పోర్ట్ సేవలు , హెల్త్ కార్డ్ సేవలు వంటి అనేక రకమైన సేవలు మనం సిఎస్సి ద్వారా ప్రజలకు అందించవచ్చని అన్నారు. కామన్ సర్వీస్ సెంటర్ తో పాటు జిరాక్స్ సెంటర్, జనరల్ స్టోర్స్ వంటివి ఏర్పాటు చేసి వ్యాపార విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జీవితంలో ఆటంకాలు వచ్చినప్పుడు అధైర్య పడకుండా ముందుకు సాగాలని అన్నారు. గ్రామంలో నిజాయితీతో ప్రజలకు సేవలు అందిస్తే వ్యాపారం క్రమంగా పెరుగుతోందని అన్నారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు.లిసి.ఎస్.సి ద్వారా మొదటి విడత శిక్షణ పొందిన మహిళలు మాట్లాడుతూలి సిఎస్సీ సెంటర్ ద్వారా గ్రామాల్లో విస్తృతంగా, సంతృప్తికరంగా సేవలు అందిస్తామని, దీంతో పాటు గ్రామాల్లో చిన్న వ్యాపారాలు ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించడంలో సహకరించాలని అన్నారు.అనంతరం సి.ఎస్.సి. దివస్ 16 సంవత్సరాల డిజిటల్ ఇన్ క్లూషన్ సందర్భంగా స్వయం సహాయక సంఘాల సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేసి, ఎస్.హెచ్.జి. మహిళలకు బయోమెట్రిక్ డివైస్ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో సి.ఎస్.సి. ప్రాజెక్టు మేనేజర్ బి. హరికృష్ణ కుమార్, టాస్క్ రీజనల్ మేనేజర్ అశోక్ కుమార్ నాయక్, ఖమ్మం ప్రాజెక్ట్ మేనేజర్ లు షేక్ ఫయాజ్, సురేష్ కుమార్, ఈడీపీ ట్రైనర్ బాలూ ప్రవరక్య, డిజి పే ఆధార్ సర్వీస్ మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ కుమార్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.







# ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌లో ఆ స్టార్స్ ఇద్దరూ ఆడతారా..



లార్డ్స్‌లో జరిగిన మూడో టెస్ట్ మ్యాచ్‌లో ఓటమి పాలైన టీమిండియా ప్రస్తుతం నాలుగో టెస్ట్ మ్యాచ్ గెలవడంపై దృష్టి సారించింది. మూడు, నాలుగు టెస్ట్ మ్యాచ్‌లకు మధ్యలో దాదాపు పది రోజుల విరామం వచ్చింది. నాలుగో టెస్ట్ మ్యాచ్ మంచెస్టర్‌లో జులై 23వ తేదీ నుంచి ప్రారంభం కాబోతోంది. ఆ మ్యాచ్‌లో గెలిస్తేనే టీమిండియా రేస్‌లో నిలిచే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్ 2-1తో ఆధిక్యంలో ఉంది. ఈ నేపథ్యంలో నాలుగో మ్యాచ్‌లో గెలిస్తేనే టీమిండియా నిలుస్తుంది. నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కీలక ఆటగాళ్లు రిషభ్ పంత్, జస్ప్రీత్ బుమ్రా ఆడతారా అనేది అనుమానంగా మారింది. వర్క్‌లోడ్ కారణంగా బుమ్రా నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో ఆడబోయేది లేదని వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలపై మాజీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రా కచ్చితంగా ఆడాలని, లేకపోతే ఆ మ్యాచ్‌లో పరిస్థితి టీమిండియాకు అనుకూలంగా ఉండదని చెబుతున్నారు. దీంతో బుమ్రాను ఆడించే విషయంలో జట్టు మేనేజ్‌మెంట్ పునరాలోచనలో పడినట్టు తెలుస్తోంది. ఇక, మూడో టెస్ట్ మ్యాచ్‌లో గాయపడిన రిషభ్ పంత్ కూడా నాలుగో మ్యాచ్‌కు డౌట్‌గానే కనిపిస్తున్నాడు. పంత్ చేతి వేలికి గాయమైన సంగతి తెలిసిందే. దీంతో మూడో టెస్ట్ మ్యాచ్‌లో పంత్ కీపింగ్ కూడా చేయలేకపోయాడు. ఈ నేపథ్యంలో నాలుగో టెస్ట్ మ్యాచ్‌కు పంత్ అందుబాటులో ఉంటాడా అనేది అనుమానంగా మారింది. అయితే పంత్ వేలికి పెద్ద గాయం కాలేదని, కాస్త విశ్రాంతి తీసుకుంటే సరిపోతుందని సమాచారం. ఒకవేళ వీరిద్దరూ దూరమైతే మాత్రం జట్టుకు తీరని లోటే అని ఒప్పుకోక తప్పదు. కాగా, వరుసగా విఫలమవుతున్న కరుణ్ నాయర్‌ను పక్కన పెట్టి నాలుగో టెస్ట్‌లో సాయి సుదర్శన్‌ను తీసుకుంటారని వార్తలు వస్తున్నాయి.

# ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల..






**నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా జో రూట్.. బౌలర్‌గా జస్ప్రీత్ బుమ్రా..!**


ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌ను బుధవారం విడుదల చేసింది. ఇంగ్లండ్ స్టార్ బ్యాట్స్‌మెన్ జో రూట్ ఐసీసీ నెంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఇక టాప్ టెన్‌లో ముగ్గురు భారత ఆటగాళ్లు ఉన్నారు. లార్డ్స్ టెస్టులో వీరోచితంగా పోరాటం చేసిన ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా 34వ స్థానానికి చేరుకున్నాడు. లార్డ్స్‌లో భారత్‌తో జరిగిన మూడో మ్యాచ్‌లో ఇంగ్లండ్ 22 పరుగుల తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లిష్ ప్లేయర్ జో రూట్ తొలి ఇన్నింగ్స్‌లో 104, రెండో ఇన్నింగ్స్‌లో 40 పరుగులు చేయడంతో టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి చేరుకున్నాడు. ప్రస్తుతం అతని ఖాతాలో 888 పాయింట్లు ఉన్నారు. ఇక మరో ఇంగ్లండ్ ప్లేయర్ హ్యారీ బ్రూక్ రెండుస్థానాలు దిగజారి మూడోస్థానానికి పడిపోయాడు. న్యూజిలాండ్ సీనియర్ ప్లేయర్ కేన్ విలియమన్స్ రెండోస్థానంలో ఉన్నాడు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్ స్మిత్ నాలుగో స్థానంలో ఉన్నాడు. ఇక టీమిండియా యువ ఆటగాడు యశస్వి జైస్వాల్ ఒక స్థానం దిగజారి ఐదోస్థానానికి చేరుకున్నాడు. సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా ఆరు, శ్రీలంక ప్లేయర్ కమిందు మెండిస్ ఏడు, టీమిండియా వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ ఎనిమిది, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొమ్మిదో స్థానాల్లో ఉన్నారు. పంత్ ఒక స్థానం, గిల్ మూడుస్థానాలు దిగజారాడు. ఇక పదో స్థానంలో ఇంగ్లండ్ ప్లేయర్ జేమీ స్మిత్ పదో స్థానంలో నిలిచాడు. అయితే, లార్డ్స్‌లో 72 పరుగులు, 61 నాటౌట్‌గా నిలిచిన జడేజా ఐదు స్థానాలు ఎగబాకి 34వ స్థానానికి చేరుకున్నాడు. ఇదే మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో 100, సెకండ్ ఇన్నింగ్స్‌లో 39 పరుగులు చేసిన కేఎల్ రాహుల్ కూడా ఐదు స్థానాలు ఎగబాకి 35వ స్థానంలో ఉన్నాడు. లార్డ్స్‌లో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ 77 పరుగులకు ఐదు వికెట్లు సాధించి, బ్యాట్స్‌మెన్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గెలువడంతో రెండుస్థానాలు ఎగబాకి 42వ స్థానానికి చేరుకున్నాడు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్ టీమిండియా మిస్టరీ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా నెంబర్ వన్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ప్రస్తుతం బుమ్రా ఖాతాలో 901 పాయింట్లు ఉన్నాయి. ఇక దక్షిణాఫ్రికాకు చెందిన కగిసో రబాడా రెండోస్థానంలో కొనసాగుతున్నాడు. ఆస్ట్రేలియన్ ఫాస్ట్ బౌలర్ స్కాట్ బోలాండ్ గణనీయంగా ఎగబాకి ఆరు స్థానాలు ఎగబాకి కెరీర్‌లో అత్యుత్తమంగా ఆరో స్థానానికి చేరుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌లో 62 వికెట్లు 16.53 సగటుతో వికెట్లు తీసిన బోలాండ్.. ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమర్స్ జార్జ్ లోహ్మాన్, సిడ్నీ బార్న్స్ మాత్రమే మెరుగైన సగటుతో వికెట్లు పడగొట్టారు. ఇప్పటికే టాప్-10లో ఆస్ట్రేలియా ప్లేయర్లు పాట్ కమ్మిన్స్, జోష్ హాజిల్‌వుడ్, నాథన్ లియాన్, మిచెల్ స్టార్క్‌లతో ఐసీసీ ర్యాంకింగ్స్ టాప్ టెన్‌లో చోటు దక్కించుకున్నాడు. 1958లో ఇంగ్లండ్ జట్టు టాప్ 12లో ఆరుగురు బౌలర్లు ఉండగా.. తాజాగా ఐదుగురు ఆస్ట్రేలియా బౌలర్లు ఐసీసీ ర్యాంకింగ్స్‌లో చోటు దక్కించుకున్నారు. ఇక టీమిండియా ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ 58వ స్థానం నుంచి 46వ స్థానానికి చేరుకున్నాడు.

# మూడో టెస్ట్ ఓటమికి జడేజానే కారణం.. విమర్శకులకు పుజారా స్ట్రాంగ్ రిప్లై..



ఇంగ్లండ్‌తో లార్డ్స్ వేదికగా జరగిన మూడో టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా స్వల్ప తేడాతో ఓటమి పాలైంది. 22 పరుగుల స్వల తేడాతో పరాజయం మూటగట్టుకుంది. ఆ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా అద్భుత పోరాట పటిమను ప్రదర్శించాడు. 181 బంతులు ఆడి 61 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. టీమిండియాను గెలిపించేందుకు చివరి వరకు ప్రయత్నించాడు. అయితే దురదృష్టం వెంటాడడంతో టీమిండియా ఓటమి పాలైంది. టీమిండియా ఓటమి పాలవడానికి జడేజానే కారణమని కొందరు మాజీలు విమర్శిస్తున్నారు. జడేజా మొదటి నుంచే కాస్త వేగంగా ఆడి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని కొందరు అభిప్రాయపడ్డారు. జడేజా డిఫెన్సివ్ మైండ్‌సెట్ కారణంగానే టీమిండియా ఓడిపోయిందని విమర్శిస్తున్నారు. టీమిండియా మాజీ క్రికెటర్లు గంగూలీ, అనిల్ కుంబ్లే, సునీల్ గవాస్కర్, అశ్విన్ ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వీరిపై మరో మాజీ క్రికెటర్ ఛతేశ్వర్ పూజారా ఆగ్రహం వ్యక్తం చేశాడు. వారి వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చాడు. 'చివరి రోజు లార్డ్స్ పిచ్ చాలా మందకొడిగా ఉంది. బంతి కూడా సాఫ్ట్‌గా మారిపోయింది. అలాంటి పరిస్థితుల్లో వేగంగా ఆడడం కుదిరే పని కాదు. ఈ సిరీస్‌లో జడేజా బ్యాటింగ్ బాగుంది. నాలుగో ఇన్నింగ్స్‌లో అలా బ్యాటింగ్ చేయడం సులభం కాదు. టెయిలెండర్ల అండతో మ్యాచ్‌ను ముగించాలని జడేజా అనుకుని ఉండవచ్చు. అనవసరంగా వికెట్ పారేసుకోకూడదని జడేజా పట్టుదలగా ఆడాడు. అయితే అదృష్టం కలిసి రాలేదు' అని ఛతేశ్వర్ పూజారా అభిప్రాయపడ్డాడు.

# చంద్రబాబుకు తలొగ్గుతున్న కేంద్రం !




హైదరాబాద్, జూలై 16((అక్షరంన్యూస్)

దొడ్డిదారిన దోపిడీచేయాలి. ఏదో రకంగా డబ్బులు వెనకేసుకోవడం రాజకీయ నాయకులకు అలవాటుగా మారింది. ముఖ్యంగా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల పాలకులు అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నా.. కేంద్రం చోద్యం చూస్తోంది. ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబుకు ఇప్పుడు బిజెపి వంతపాడుతోంది. ఆయన తానా అంటే..కేంద్రం తందానా అంటోంది. కారణం..బాబు ఎంపిల మద్దతుతో ఎన్డిఎ ప్రభుత్వం కొనసాగడమే. చాపకింద నీరులా చంద్రబాబు కూడా తనకు అనుకూలంగా ఉన్న పనులను మెల్లగా కానిచ్చే స్తున్నారు. మోడీ, అమిత్ షాలు కూడా బాబు పురమాయిస్తున్న పనులకు తలూపుతున్నారు. విశాఖ ఉక్కుకు నిధులు కేటాయించారు. పోలవరంకు నిధులు ఇచ్చారు. అమరావతికి నిధులు మంజూరు చేశారు. విశాఖలో యోగా డేను పెట్టి ప్రధానిని రప్పించారు. కేంద్రమంత్రులు ఎపికి వచ్చి వాలుతున్నారు. బాబుతో సంప్రదిం పులు చేస్తున్నారు. అశోకగజపతిని గవర్నర్‌ను చేశారు. ఇందులో కొన్ని రాష్ట్ర ప్రయోజనాలకు ఉద్దేశించి నవే. అమరావతిలో ఇప్పటికే 35వేల ఎకరాలు సేకరించినా, అది సరిపోదంటూ..మరింత భూమికి బాబు ఎసరు పెట్టారు. మరో 40వేల ఎకరాల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు. విభజన తరవాత తొలి ఐదేళ్ల కాలంలో అమరావతిని పూర్తి చేయలేదు. పోలవరంను పట్టాలకెక్కించలేదు. పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయలేదు. ఇప్పటికీ వారు కూడు,గూడు కోసం అల్లాడుతున్నా పట్టించుకోవడం లేదు. పోలవరం ఇప్పటికీ పూర్తి కాలేదు. ఎపిలో కలుపుకున్న ఐదు మండలాల సంగతి మాట్లాడడం లేదు. భద్రాచలం ఇవోపై దాడి చేసినా కిమ్మనడం లేదు. పోలవరం ఇంకా పూర్తికాకముందే పోలవరం-బనకచర్ల లింకు ప్రాజెక్టుపై చంద్రబాబు హడావిడి చేస్తుండడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. నీటి సమస్యలపై ఏనాడూ చర్చలకు పిలవని కేంద్రం చంద్రబాబు చెప్పగానే బనకచర్లపై మాట్లాడుకుందాం రా.. అంటూ తెలంగాణ సిఎంకు కూడా కబురు పెట్టారు. అసలు నీటి సమస్యలు పక్కకు పోయాయి. కొత్తగా బనకచర్లపై కేంద్రం కూడా గంగిరెద్దులా తలూపుతోంది. అసలు ఈ ప్రాజెక్టు సాధ్యమా కాదా అన్న కోణంలో ఎవ్వరూ ఆలోచించడం లేదు. ఆలోచిస్తే ఎక్కడ తమ పీఠాలు కదులుతాయో అని బిజెపి నేతలు భయంతో ఉన్నారు. తెలంగాణ ప్రాజెక్టులపై మాత్రం మాట్లాడడం లేదు. కాళేశ్వరం అక్రమాలపై మాట్లాడిన వారు చర్యలు తీసుకోవడం లేదు. అసలు చంద్రబాబు చేస్తున్న హడావిడి అంతా చూస్తుంటే బనకచర్ల మరో కాళేశ్వరంగా మారడం ఖాయమని చెప్పవచ్చు. కేవలం డబ్బుల కోసమే ఈ ప్రాజెక్టుపై తెగ ప్రచారం చేస్తున్నారని చెప్పవచ్చు. ఎందుకంటే ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల అప్పులపాలైన ఏపీ సర్కారు, బనకచర్ల కోసం మరో రూ. 82వేల కోట్ల అప్పు చేసేందుకు ఎందుకు తెగిస్తోందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అసలు అక్కడ వరద జలాలే లేవని కేంద్ర సంస్థలు చెబుతున్నా.. ఈ ప్రాజెక్ట్ మరో కాళేశ్వరంలా మారి, ఏపీ పాలిట తెల్ల ఏనుగు అవుతుందని అక్కడి ఇరిగేషన్ నిపుణులు, మేధావులు హెచ్చరిస్తున్నా చందరబాబు మాత్రం ఎక్కిడికి వెళ్లినా బనకచర్ల అంటూ తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు. మిగులు జలాలు అంటూ పలవరిస్తున్నారు. దీని వెనుక అసలు కారణం వేరే ఉందనే వాదన వినిపిస్తున్నది. గతంలో తెలంగాణలో కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి లాంటి కీలక ప్రాజెక్టులతో పాటు అటు- ఏపీలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ లాంటి భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టి లక్షల కోట్లు సంపాదించిన ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే.. ఇప్పుడు ఈ బనకచర్ల ప్రాజెక్టునూ చేపట్టేందుకు ముందుకు వచ్చినట్లు తెలిసింది. అవసరమైతే తెలంగాణ ప్రభుత్వాన్ని ఒప్పిస్తానని ఆ కాంట్రాక్ట్ సంస్థ ఆఫర్ ఇచ్చినట్లు అక్కడి అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో చర్చ జరుగుతున్నది. మొత్తమ్మీద 40,500 ఎకరాల వ్యవసాయ భూములు, 17 వేల ఎకరాల అటవీ భూములు సేకరించి, 18 గ్రామాలను ముంచి, 10 లిఫ్టులు పెట్టి, నెలనెలా కరెంట్‌కు వేల కోట్లు- ఖర్చు పెడ్తూ 575 కిలోమీటర్లకు గోదావరి నీళ్లు ఎత్తిపోయడం అసాధ్యమని వేరుగా చెప్పనక్కరలేదు. ఎందుకంటే కాళేశ్వరంలో ఇలాగే జరిగింది. మహాద్భుత కట్టడంగా ఆనాడు కెసిఆర్ ప్రచారం చేసి లక్షకోట్లు తగలేశారు. గోడకేసిన సున్నంలా చేశారు. కేవలం తమవారి, తన పొలాలు పారించుకునేలా కాళేశ్వరం డిజైన్ చేసుకున్నారు. ఈ విమర్శలపై ఆరోపణలు వచ్చినా పెద్దగా విచారణ సాగడం లేదు. కాళేశ్వరంలో ఎవరు ఎంత తిన్నారో కానీ అధికారులు మాత్రం కోట్లకు పడగ లెత్తారు. ఇందులో భాగస్వాములు అయిన అధికారులు ఎసిబికి చిక్కి కేసులు ఎదుర్కొంటున్నారు. ఊచలు లెక్క పెడుతున్నారు. ఇకపోతే బనకచర్ల పేరుతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసి, శ్రీశైలం నుంచి కృష్ణా నీటిని మళ్లించే ఎత్తుగడ కూడా ఇందులో దాగివుందని స్పష్టమవుతున్నది. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ అవలంబించిన విధానాలనే బనకచర్ల ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు ఫాలో అవుతున్నారని అనిపిస్తోంది. 10 లిఫ్టులు, 38 కిలోమీటర్ల పొడవైన సొరంగాల ద్వారా 575 కిలోమీటర్ల దూరంలో ఉన్న బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌కు గోదావరి నీళ్లను తరలించేలా పీబీ లింక్ ప్రాజెక్టును రూ.82 వేల కోట్లతో నిర్మించాలని ఏపీ నిర్ణయించింది. ఇది అంచనా మాత్రమే. ప్రాజెక్టు పూర్తయ్యే సరికి మొత్తం ఖర్చు రూ.లక్ష కోట్లు- దాటనుంది. ఈ క్రమంలో ఇప్పటికే పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు నీళ్లను తరలించే సెగ్మెంట్ పనులకు టెండర్లను పిలిచేందుకు ఏపీ సర్కారు రెడీ అవుతోంది. పనిలో పనిగా సెగ్మెంట్ పనులను సైతం సమాంతరంగా చేసే అంశంపైనా కసరత్తు చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలక పనులు దక్కించుకున్న ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే బనకచర్ల మెయిన్ వర్క్స్ చేపట్టేందుకు ముందుకు వచ్చి నట్లు తెలిసింది.దాదాపు రూ.50 వేల కోట్ల పనులను అప్పనంగా పంచే ప్రయత్నాలు జరుగుతున్నాయనే చర్చ ఏపీ అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో జరుగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో దాదాపు 56 సబ్ కాంట్రాక్ట్ పనులను ఆనాటి బీఆర్ఎస్ సర్కారు ఇచ్చిందని కాళేశ్వరం కమిషన్ విచారణలో ఇప్పటికే తేలింది. ఇప్పుడు బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలోనూ అదే రీతిలో సబ్ కాంట్రాక్టుల దందాకు తెరలేపు తున్నట్టు తెలుస్తోంది. లక్షల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టు నిర్మించినా ప్రయోజనం ఉండదని మేధావులు సైతు అంగీకరిస్తున్నారు. పోలవరం పూర్తయితే తప్ప నీటి చుక్క కూడా తరలించే పరిస్థితి లేనప్పటికీ చంద్రబాబు మాత్రం బనకచర్ల ద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేస్తానని చెప్పడంపై ఏపీలో ఇరిగేషన్ నిపుణులు, మేధావులు, ఆర్థికవేత్తల నుంచి విస్మయం వ్యక్తమవుతోంది. ఈ క్రమం లోనే బనకచర్లకు వ్యతిరేకంగా విజయవాడ కేంద్రంగా ఇటీవల ఆలోచనాపరుల వేదిక పురుడుపోసుకుంది. ఈ మేరకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వేదిక బాధ్యులు మాజీ డీజీపీ ఏబీ వెంకటేశ్వర్రావు, కంభంపాటి పాపారావు, అక్కినేని భవాని ప్రసాద్, టి.లక్ష్మీ నారాయణ ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశారు. ఇప్పటికే 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకు పోయిన ఏపీపై బనకచర్ల ప్రాజెక్టు మరో గుదిబండలా మారబోతోందని, అందుకే ప్రాజెక్టును అడ్డుకోవాలని ప్రజల్ని హెచ్చరిస్తున్నారు. దీనితో అయినా కేంద్రం ఇలాంటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది.

# ముఖం చాటేసిన వర్షాలు

**నైరుతి కానరాక రైతుల్లో ఆందోళన**

**వేసిన పంటలు దక్కుతాయా లేదా అన్న భయం**



హైదరాబాద్, జూలై 16((అక్షరంన్యూస్)

అనేక జిల్లాల్లో వర్షాలు రైతులను ఊరించి ఉసూరుమనిపించాయి. వానాకాలం సీజన్ ప్రారంభమై 45 రోజులు దాటుతున్నా, సరైన వానలు కురవకపోవడంతో వేసిన విత్తనాలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. మే నెల రెండో వారంలో కురిసిన వర్షాలతో అన్నదాతలు సంతోషపడ్డారు. కొందరు పత్తి విత్తనాలు నాటుకోగా, మరికొందరు వరి నారుమడులు దున్నుకున్నారు. ఇంకొందరు నేరుగా వడ్లు చల్లుకున్నారు. ఆ తర్వాత అడపాదడపా వర్షాలు తప్ప వానలు జోరందుకోవడం లేదు. దీంతో ఈ సీజన్‌లో ఇప్పటి వరకు లోటు- వర్షపాతమే నమోదైంది. వెదజల్లుడు పద్ధతిలో వేసిన వరి పొలాలతో పాటు, నారుమడులు, పత్తి మొక్కలు ఎండే పరిస్థితి వచ్చింది. వాటిని కాపాడుకునేందుకు అన్నదాతలు కష్టాలు పడుతున్నారు. బావి, బోర్లున్న రైతులు నీటి తడులు కట్టుకుంటుండగా, పూర్తిగా వర్షాధారంపైనే పంటలు

వేసిన రైతులు మాత్రం చినుకు పడకపోతుందా అని ఆశగా ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. అనేక మండలాల్లో లోటు వర్షపాతం నమోదైంది. సాధారణం కంటే తక్కువగా వర్షాలుపడ్డాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొంత భిన్నమైన పరిస్థితి ఉంది. 23 మండలాలకు గాను 11 మండలాల్లో లోటు- వర్షపాతం నమోదైంది. నాలుగు మండలాల్లో సాధారణం కంటే ఎక్కువగా వర్షాలు పడగా, మిగిలిన 8 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. పినపాకలో 46.8 శాతం, కరకగూడెంలో 46.5 శాతం, దుమ్ముగూడెంలో 42.7, మణుగూరులో 34.7 శాతం లోటు- వర్షపాతం నమోదైంది. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల కారణంగా నారుమడులు ఎండిపోతున్న విషయాన్ని బాధిత రైతులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో నాలుగు రోజుల కింద సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని విడుదల చేశారు. రెండ్రోజుల కింద పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని విడుదల చేశారు. నాలుగైదు రోజుల్లో ఆయకట్టు- మండలాల పరిధిలో ఈ ప్రాజెక్టుల ద్వారా విడుదల చేసిన నీరు పంటలకు ఉపయోగపడే అవకాశం ఉంది. ఆయకట్టు- లేని మండలాల్లో మాత్రం పూర్తిగా వర్షాలపైనే ఆధారపడి ఉండడంతో వానలు ముమ్మరంగా కురిస్తే తప్ప పంటలను దక్కించుకునే పరిస్థితి లేదు. సరైన వర్షాలు లేక మొలిచిన పత్తి మొక్కలు వాడిపోతున్నాయి.. మొదట వేసిన విత్తనాలు మొలవకపోవడంతో రెండోసారి వేయాల్సి వచ్చింది. వాన వస్తేనే పెట్టిన పెట్టుబడులైనా వస్తాయని ఆశ పడుతున్నారు. జులై నెల సగం గడిచినా ఆశించిన మేర వర్షాలు పడకపోవడంతో నారు ముదిరిపోతోంది. మరో వారం రోజుల్లో వర్షాలు పడకపోతే నారు పనికి రాకుండా పోతుంది. లక్షలాది మంది రైతుల పరిస్థితి ఇదే విధంగా ఉంది. వానాకాలం ప్రారంభమై నెలన్నర గడిచినా కనీస వర్షపాతం నమోదు కాకపోవడంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. లోటు వర్షపాతం నమోదు కావడం కలవరపెడుతోంది. ప్రస్తుత సీజన్‌లో లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తారని వ్యవసాయ అధికారులు అంచనా వేయగా జులై రెండో వారం గడిచినా 20 శాతం పంటలు కూడా సాగులోకి రాలేదు. ఉమ్మడి మెదక్ జిల్లాలో వరి 3.6 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతుందని అంచనా వేస్తే ప్రస్తుతం 30 వేల ఎకరాలలోపే సాగవుతుంది. 1.20 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని అంచనా వేయగా 60 వేల ఎకరాల్లో మాత్రమే గింజలు విత్తారు. మొక్కజొన్న 30 వేల ఎకరాల్లో అంచనా వేయగా 15 వేలు, కందులు 10 వేల ఎకరాల అంచనాల్లో 3 వేల ఎకరాల్లో మాత్రమే సాగు చేస్తున్నారు. జిల్లాలో జులై రెండో వారం నాటికి 183.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు 155.9 మిల్లీ మీటర్ల వర్షం మాత్రమే కురిసింది. సాధారణ వర్షపాతంలో 27.3 లోటు- వర్షపాతం నమోదైంది.

## అమరావతి కోసం మరో 40వేల ఎకరాలు

- **రైతుల్లో తీవ్ర ఆందోళన...భయం**
- **ఉన్నది ఊడ్చేలా ఉన్నారన్న ఆందోళన**

హైదరాబాద్, జూలై 16((అక్షరంన్యూస్)

అమరావతి రాజధానిలో మరికొంత భూసేకరణ అవసరమని భావించి, ఇటీవల కేబినేట్‌లో తీర్మానించారు. మరో 40వేల ఎకరాలు సేకరించేందుకు అంగీకరించారు. దీంతో ఇప్పుడు రాజధాని గ్రామాల్లో అలజడి చెలరేగుతోంది. ఇప్పటికే భూములు ఇచ్చినరైతులకు ఎలాంటి ఆర్థిక ప్రతిఫలం దక్కలేదు. మళ్లీ భూములనగానే రైతుల్లో గుబులు మొదలయ్యింది. 40వేల ఎకరాలు అంటేమామూలు విషయం కాదు. అయితే రైతుల్లో ఉన్న వ్యతిరేకతను చల్లబరిచే పక్రియను వేగవంతం చేశారు. భూమి లేని పేదలకు ఇస్తున్న పెన్షన్ల సంఖ్యను పెంచారు. రైతులకు ఇవ్వాల్సిన కౌలును ఒకటీ-రెండు రోజుల్లో చెల్లించేలా ఏర్పాట్లు చేస్తున్నామని గ్రామాల్లో ప్రచారం చేశారు. అలాగే మెడికల్ క్యాంపులు, ఇతరత్రా కార్యక్రమాలూ చేపట్టారు. భూ సమీకరణ పక్రియ చేపడుతున్నారా లేదా అనే అంశంపై సామాజిక మాధ్యమాల్లో వేర్వేరు రూపాల్లో ప్రచారం చేస్తున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటి కంపెనీల ఏర్పాటు- కోసం రెండోదశ భూసమీకరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పుడే సమీకరించాలా? లేదా కొంత కాలం వేచి ఉండాలా అనే ఆలోచనలో పడ్డట్లు- తెలిసింది. 20, 496 ఎకరాలు సమీకరణ కింద తీసుకోవాలని ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన సిఆర్‌డిఏ అథారిటీ- సమావేశంలో నిర్ణయించిన సంగతి తెలిసిందే. దానిపై క్యాబినెట్లోనూ చర్చ జరిగింది. ఆమోదించిన సమయంలో ఎప్పుడు నోటిఫికేషన్ ఇవ్వాలనే అంశం నిర్ణయించలేదు. దీంతో పూలింగ్ పక్రియను ప్రారంభించలేదు. ఇప్పటికే . పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అందరి కంటే ముందుగా అమరావతి మండల పరిధిలోని గ్రామాల్లో సమీకరణ పక్రియపై రైతులతో సమావేశాలు నిర్వహించారు. అప్పట్లో రైతుల్లో పెద్దగా అవగాహన లేకపోవడంతో ఎమ్మెల్యే చెప్పారనే పేరుతో తలూపారు. ఈలోపు వారందరూ గత పూలింగ్ ఏరియాలో ఉన్న పరిస్థితులపై అధ్యయనం చేశారు. అనంతరం పూలింగ్‌కు భూములు ఇవ్వకూడదనే నిర్ణయానికి వచ్చారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి చేరడంతోపాటు- గతంలో సమీకరణకు ఇచ్చిన ప్రాంతంలో ప్లాట్లనే అభివృద్ధి చేయలేదనే అంశంపై పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అథారిటీ- ఆమోదం పొందినప్పటికీ ప్రభుత్వం ముందడుగు వేయడం లేదు. అమితు ప్రభుత్వానికి వీలైనప్పుడు ప్రక్రియ చేపడుతుందని అధికారులు తెలిపారు. నిర్దిష్ట కాలపరిమితి ఏమీ నిర్ధారించనందున ప్రభుత్వానికి వీలైన సమయంలో నిర్ణయం అమలు చేస్తుందని వివరించారు. సమీకరణ నిలిపేశారనే వార్తలు వస్తున్నాయని ప్రశ్నించగా పూలింగు నోటిఫికేషన్ విడుదల చేయకుండా నిలిపేయడం అనే ప్రశ్నే ఉత్పన్నం కాదని చెప్పారు.

## దరఖాస్తులు పరిశీలించాక కొత్త కార్డులు

**ఆన్‌లైన్‌లో పరిశీలన అయ్యాక జారీ**

హైదరాబాద్, జూలై 16((అక్షరంన్యూస్)

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కొత్త రేషన్ కార్డులు 771 జారీ కానున్నాయి. పాత వాటితో పాటు, కొత్త కార్డుల్లో అదనంగా 1,73,388 మంది సభ్యులను చేర్చారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి కొత్త కార్డులు జారీ చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇది నిరంతర పక్రియ. కొత్త కార్డుల పంపిణీ ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాల తర్వాత లబ్ధిదారులకు ఇస్తాం. ఇప్పటికే పత్రాలు వచ్చాయి. ఆన్‌లైన్‌లో వచ్చే అప్లికేషన్లను పరిశీలిస్తూ వెంటనే జారీ చేస్తున్నాం. ఇంకా జారీ చేస్తాం అని అన్నారు. నియోజకవర్గాల వారీగా మీటింగ్‌లు నిర్వహించి కార్డుల పంపిణీ చేసే అవకాశముందని అధికారులు పేర్కొంటున్నారు. దీనిపై ఉన్నతాధికారుల నుంచి సమాచారం రావాల్సి ఉందని చెబుతున్నారు. సీఎం సందేశంతో కూడిన లేఖలు ఇప్పటికే డీఎస్‌వో ఆఫీసులకు చేరాయి. కార్డులతోపాటు-, లబ్ధిదారుల సంఖ్య పెరిగిన దృష్ట్యా బియ్యం కోటా పెరగనుంది. ఈ నెలలో కొత్తగా జారీ అవుతున్న కార్డులు, కొత్త సభ్యులకు సెప్టెంబర్ నెలలో రేషన్ బియ్యం ఇస్తారు. ఇప్పటికే ఆగస్టు నెల వరకు 3 నెలల కోటాను జూన్ లోనే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కొత్త కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ సర్కార్ కొత్తగా రేషన్ కార్డులతో పాటు-, ఇది వరకు ఉన్న కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లు చేర్చే పక్రియ చేపట్టింది. గ్రామాలు, టౌన్‌లలో ప్రజా పాలన మీటింగ్‌లు నిర్వహించి అప్లికేషన్లు స్వీకరించారు. దీంతో పాటే మీసేవలో అప్లికేషన్లు తీసుకున్నారు. గత కొన్ని నెలలుగా పాత రేషన్ కార్డుల్లో సభ్యులను చేర్చటం, కార్డుల జారీ పక్రియ నిర్వహిస్తోంది. అప్లికేషన్లను వెరిఫికేషన్ చేసి అర్హులైన వారికి ఆన్ లైన్‌లో ఎంట్రీ చేసి కార్డులు ఇస్తారు. ఇప్పటికే కొత్త సభ్యులను పాత కార్డుల్లో చేర్చిన వారికి కూడా బియ్యం వచ్చాయి. చాలా మంది కొన్నేళ్లుగా రేషన్ కార్డుల కోసం, కొత్త సభ్యులను చేర్చటం కోసం మీసేవాతో పాటు, ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకున్నారు. గ్రామాలకు వచ్చే ప్రజాప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నవించారు. కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో కూడా తమకు రేషన్ కార్డులు ఇప్పించాలని వినతిపత్రాలు ఇచ్చారు. కొత్త కార్డులను జారీ చేయడంతో పాటు-, మెంబర్లను చేర్చడం పై గత ప్రభుత్వం దృష్టి సారించలేదు. దీంతో ప్రతి జిల్లాలో వేలాది సంఖ్యలో అప్లికేషన్లు ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి.

## కర్కాటక సంక్రమణం

**దక్షిణాయనం ప్రారంభం**

హైదరాబాద్, జూలై 16((అక్షరంన్యూస్)

ఇంగ్లీష్ క్యాలెండర్ ప్రకారం ప్రతి జనవరి 15 నుండి జూలై 15 వరకు ఉత్తరాయణం అని జూలై 16 నుండి జనవరి 14 వరకు ఉండే కాలాన్ని దక్షిణాయణం అని అంటారు.ఖగోళ శాస్త్ర పరంగా చూస్తే సూర్యుడి గమనంలో కలిగిన మార్పులే ఉత్తరాయణ, దక్షిణాయనాలు. 'అయనం' అంటే ప్రయాణం అని అర్థం. దక్షిణాయనం అంటే దక్షిణ దిశగా ప్రయాణం చేయడమనే అర్థం వస్తుంది. సూర్యుడు తూర్పు దిశలో ఉదయిస్తాడని మనకు తెలుసు. కానీ మనం సూర్యోదయాన్ని గమనిస్తే, అది సరిగ్గా తూర్పు దిశలో జరగదు. సూర్యుడు సరిగ్గా తూర్పు దిశ మధ్యలో ఉదయించేది సంవత్సరంలో 2 రోజులు మాత్రమే. మొదటిది సెప్టెంబరు 23, రెండవది మార్చి 21. మిగితా రోజులలో 6 నెలల కాలం కాస్త ఈశాన్యానికి దగ్గరగానూ, మరో 6 నెలల కాలం ఆగ్నేయానికి దగ్గరగానూ సూర్యోదయం జరుగుతుంది. సూర్యుడు ఈశాన్యానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని 'ఉత్తరాయనం' అని, ఆగ్నేయానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని 'దక్షిణాయనం' అని అంటారు. ఈ దక్షిణాయనంలో సూర్యుడు భూమధ్య రేఖకు దక్షిణ దిశలో పయనిస్తాడు.ఆధ్యాత్మికంగా చెప్పుకోలవలసి వస్తే ఉత్తరాయణం దేవతలకు పగలు అయితే, దక్షిణాయనం దేవతలకు రాత్రి కాలం. ఈ కాలంలో శ్రీమహావిష్ణువు యోగనిద్రలో ఉంటాడు. ఇటువంటి సమయంలో మనిషి ఎదుగుదలకు దైవశక్తి సహాయం బాగా అవసరం. అందుకే దేవతల శక్తిని ప్రేరేపించడనికి ఈ కాలంలో అనేక ఉపాసనలు చేస్తారు. అందువల్ల ఇది ఉపాసన కాలం కూడా అయ్యింది. సంవత్సరంలో ఉత్తారాయనానికి ఎంత విశిష్టత ఉందో, దక్షిణాయనానికి కూడా అంతే ఉంది. రెండు కాలపురుషుని అంతర్భాగాలే.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609